దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE ™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



సంపుటి : 24 | సంచిక : 76 | ది.20-5-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు

- ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే
- ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి
- దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,మే 19 (వార్తాప్రభ) :** జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

**రేషన్ సరుకుల పంపిణీపై అభిప్రాయాలు :** మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా... అనే అంశంలో 62 శాతం మంది లేదు అని చెప్పారు. పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని.... నేరుగా వారి ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని... ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సిఎం అన్నారు. బస్టాండ్‌లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని సిఎం అన్నారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తి వెల్లడించారు. ఇక పంచాయతీ సేవల విషయానికి వచ్చేసరికి... ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు.

**ప్రభుత్వ సేవల్లో డాటా అనలటిక్స్ కీలకం :** ప్రభుత్వ సేవల విషయంలో డాటా అనలటిక్స్ కీలకమని సిఎం అన్నారు. డాటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖల తమ పనితీరును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సమర్ధవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. ఒక ప్రభుత్వ పథకం, లేదా కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని దానికి అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రతి శాఖలో ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డాటాపై అనలటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని సిఎం సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌లో జూన్ నాటికి 500 సేవలు :** వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ... ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ఇందులో మొదటి దశ 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారు. దీనిలో 38 సంస్థలు భాగస్వాములు అయ్యేందుకు ఆసక్తి చూపించాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ సిద్దం కాగా... టెండర్ల ప్రక్రియ జూన్ 12 నాటికి పూర్తి అవుతుంది.

# కష్టంగా జైలు జీవితం.. బెయిలు కోసం గాలి తాపత్రయం



**హైదరాబాద్,మే 19 (వార్తాప్రభ) :** ఓబులాపురం మైనింగ్ కేసులో శిక్ష అనుభవిస్తున్న కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి బెయిలు కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన వయసు, సామాజిక సేవా కార్యక్రమాలను చూసి బెయిల్ మంజూరు చేయాలని న్యాయమూర్తిని కోరారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉండటంతో జైలులో ఉండలేకపోతున్నానని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. గాలి బెయిల్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ఎలాంటి తీర్పు వెలువరించనుందనేది ఆసక్తిరేపుతోంది. ఓబులాపురంలో అక్రమ మైనింగ్ నిర్వహించారని, ఏపీ, కర్ణాటక సరిహద్దులు చెరిపేయడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఇనుప ఖనిజం ముడిసరుకు తవ్వుకున్నారని గాలిపై అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనపై దర్యాప్తు జరిపిన సీబీఐ పోలీసులు అక్రమ తవ్వకాలతో ప్రభుత్వానికి రూ.1,200 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని గుర్తించారు. సుదీర్ఘ విచారణ తర్వాత గత వారం ఓపులాపురంలో అక్రమ మైనింగుపై హైకోర్టు తీర్పు వెలువరించింది. నిందితుల జాబితాలో ఉన్న గాలి జనార్దన్ రెడ్డితోపాటు ఆయన బావమరిది బీ.వీ.శ్రీనివాసులరెడ్డి, రాజగోపాలరెడ్డి, అలీఖాన్ సహా ఇతరులకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీంతో మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డిని చంచల్ గూడ జైలుకు తరలించారు. అయితే వయసు మీద పడటం, పలు అనారోగ్య సమస్యలు వల్ల తాను జైలులో ఉండలేకపోతున్నానని, తన పరిస్థితిని గమనించి బెయిల్ మంజూరు చేయాలని ముద్దాయి గాలి జనార్దన్ రెడ్డి హైకోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘ కాలిక సమస్యలతో బాధపడుతున్న తనకు గతంలో బెయిల్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయ వ్యవస్థకు సహకరిస్తానని హామీతో గతంలో తన ప్రవర్తనను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థించారు. సీబీఐ అరెస్టు, చార్జిషీటు దాఖలు చేసిన తర్వాత బెయిలు తీసుకున్న ముద్దాయి గాలి జనార్దన్ రెడ్డి శిక్ష పడేవరకు న్యాయవ్యవస్థకు సహకరించారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆరోగ్యం, వయసును పరిగణనలోకి తీసువాలని గాలి న్యాయవాదులు అభ్యర్థించారు. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాదులు మాత్రం గాలి బెయిల్ పిటిషన్ ను తీవ్రంగా వ్యతిరేకించారు. బీపీ, షుగర్ వంటి వ్యాధుల పేరుతో ముద్దాయికి బెయిలు ఇస్తే కేసులో మిగిలిన దోషులు సైతం అవే కారణాలు చూపే అవకాశం ఉందని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు.

# జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 2కోట్ల మంది భాగస్వాములు కావాలి :సిఎస్ విజయానంద్





**అమరావతి,మే 19 (వార్తాప్రభ) :** జూన్ 21న విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో 5 లక్షల మంది ప్రత్యక్షంగా పాల్గోవడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి వరకూ జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో కనీసం 2 కోట్ల మంది ప్రజలు భాగస్వాములు కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయ నంద్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం,వివిధ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించి స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ (ఎస్పిఎంజి),అన్ని కోర్టు కాంప్లెక్సుల్లో మరుగు దొడ్ల నిర్మాణం తదితర అంశాలపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి సంబంధిత శాఖల కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో సమావేశం నిర్వహించారు.ముందుగా జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల గురించి సిఎస్ మాట్లాడుతూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే ప్రధాన వేదిక వద్ద 5లక్షల మంది ప్రత్యక్షంగా పాల్గొని యోగాసనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి వరకు నిర్వహించే యోగా దినోత్సవ వేడుకల్లో కనీసం 2కోట్ల మంది భాగస్వాములయ్యేలా చూడాలని కలెక్టర్లును ఆదేశించారు.దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేయాలని ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడకుల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సర్కులర్ ఆదేశాలు, జిఓలను జారీ చేయడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ గురించి మాట్లాడుతూ 50 కోట్ల రూపాయలు పైబడిన ఇన్ప్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు,క్లియరెన్సులు తదితర అంశాలను ఈఎస్పిఎంజి మానిటరింగ్ గ్రూప్ పర్యవేక్షిస్తుందని తెలిపారు.ఇందుకు సంబంధించి ఇది తొలి సమావేశమని ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్లు భూ సంబంధిత అంశాల తోపాటు ఇతర సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ముఖ్యంగా ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ ద్వారా ఆయా ప్రాజెక్టుల పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కార్యదర్శులు,కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని కోర్టు కాంప్లెక్సుల్లో మూడు మాసాల్లోగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా కలక్టర్లను సిఎస్ విజాయనంద్ ఆదేశించారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే సుమారు 50 కోట్ల రూ.ల పనులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఆయా పనులను అత్యంత ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా పూర్తి చేయాలని కలక్టర్లను ఆదేశించారు. ఈసమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ రాష్ట్రస్థాయి పర్యవేక్షణ నోడలు అధికారి యం.టి.కృష్ణబాబు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.2023లో గుజరాత్ రాష్ట్రం సూరత్ లో నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఒకే ప్రాంతంలో లక్షా 53వేల మంది పాల్గొని గిన్నిస్ రికార్డు సాధించగా ఆవేడకల్లో మొత్తం కోటి 25 లక్షల మంది భాగస్వాములు అయ్యారని తెలిపారు.కాగా జూన్ 21న విశాఖ ఆర్కె బీచ్ లో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ప్రధాన వేదిక వద్ద ప్రత్యక్షంగా 5లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 2కోట్ల మంది భాగస్వాములు అయ్యే విధంగా కృషి చేయాల్సి ఉందన్నారు.ఈఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని" Yoga for One Earth, One Health ' అనే నినాదంతో యోగాపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈనెల 21 నుండి జూన్ 21 వరకూ నెల రోజులపాటు ప్రతి ఒక్కరూ యోగాను ఆసరించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర పేరిట ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.ఈకార్యక్రమాన్ని మూడు దశలుగా చేపట్టనున్నట్టు అనగా ఈనెల 21 నుండి 27 వరకూ ప్రాధమిక దశ కింద ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ,28 నుండి జూన్ 3 వరకూ మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ,జూన్ 4 నుండి 16వరకు గ్రామ,వార్డు స్థాయిల్లో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈనెల 21న అన్నిజిల్లాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కనీసం 10 వేల మంది ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు,పిఇటిలు,యోగా అబ్యాసకులు తదితరులతో కర్టెన్ రైజర్ ఈవెంటను నిర్వహించాలని సూచించారు.ఈనెల 27న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో సమావేశమై వారి భాగస్వామ్యంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని చెప్పారు.జూన్ 21న రాష్ట్ర వ్యాప్తంగా 100 పర్యాటక మరియు ఆధ్యాత్మిక కేంద్రాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్,ఐఅండ్ఐ శాఖ కార్యదర్శి డా.ఎన్. యువ రాజ్,న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి,ఐఅండ్పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు.అలాగే పలువురు కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం: సీఎస్, డీజీపీలకు పవన్ కల్యాణ్ లేఖ

**అమరావతి,మే 19 (వార్తాప్రభ) :** తీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు.

# కష్టపడిని ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయి

- కొల్లు రవీంద్ర, రాష్ట గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి





**విజయవాడ,మే 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడ లోని ఐలాపురం హోటల్ లో ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అని అన్నారు... సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. గతంలో శాసనసభ్యులుగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.. రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.. ఆమె పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి నాకు గురుతర బాధ్యతను అప్పగించారన్నారు. నాకిచ్చిన పదవి కి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజధాని అమరావతి ని పచ్చదనం తో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. నన్ను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు. నాకు ఇచ్చిన పదవికి తప్పుని సరిగా న్యాయం చేస్తానని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మన్నూరు సుగుణమ్మ ను ఘనంగా సన్మానించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు లతోపాటు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పులివర్తి నాని , శ్రావణి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఐలాపురం వెంకయ్య తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VUYYURU**
**E.P. No. 25/2023 IN O.S. No. 110/2017**

Between :-
Pathuri Arthur Paul, S/o. Sudharshan, Hindu, Aged : 74 Yrs., Retired Employee, R/o. Door No. 7-276, Srinagar Colony, Vuyyuru Town And Mandal, Krishna District, Vuyyuru J.C.J.C. ... D.Hr

And

Poranki Naga Satyasai Varma (Died) And Others ... J.Drs

J.Drs 2 to 5 :
2. Poranki Gayatri, W/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 47 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
3. Poranki Harshit, S/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 22 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
4. Poranki Charan, S/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 21 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
5. Poranki Mutyala Kumari, W/o. (Late) Anjam Raju, Hindu, Aged About 76 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.

ఈ నెంబరు E.P. లో J.Drs కు ఆర్డర్ 21, రూల్-66 సి.పి.సి. సేల్ నోటీస్ నిమిత్తం ది. 02-07-2025వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియ చేయటమైనది.

**వాయిదా తేది : 02-07-2025**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
**టి. చంటిబాబు**
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు.
13-5-2025

**భూమి కౌలు టెండర్‌కం బహిరంగ వేలం ప్రకటన**

దేవాదాయ, ధర్మాదాయశాఖ ఏలూరుజిల్లా,ముదినేపల్లి మండలం, పెదకామనపూడి గ్రామంలో వేంచేసియున్న **శ్రీ రామలింగేశ్వర స్వామివారి** దేవస్థానమునకు సర్వహక్కు భుక్తములు కలిగియున్న ఈ క్రింది సూచించిన పట్టిక ప్రకారం మాగాణి భూమి మరియు చేపలచెరువులు క్యాష్ మక్తా కౌలు టెండర్‌కం బహిరంగవేలం పాట ది. **31-05-2025** ఉదయం **11** గంటలకు 2025-2026 నుండి 2027-2028 అనగా **3** సంవత్సరముల కాలపరిమితికి గాను దేవస్థాన కార్యాలయము వద్ద శ్రీయుత ఇన్‌స్పెక్టర్, దేవాదాయశాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో టెండర్‌కం బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు. పాటలో పాల్గొనవలయును.

| వ.నెం. | భూమివున్న గ్రామం | ఆర్.ఎస్ నెం. | విస్తీర్ణం యు॥ సెం॥ | భూమి స్థితి | ధరావతు మొత్తం | పాట జరుగు ప్రదేశంతేది సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | పెదకామనపూడి | 67/2ఎ<br>67/5బి | 0.50<br>0.50<br>1.00 | చెరువు | 10,000/- | దేవస్థానం వద్ద ది.31-5-2025 ఉ॥ 11-00 గంటలకు |
| 2. | పెదకామనపూడి | 73/3 | 0.06 | చెరువు | 3000/- | |
| 3. | పెదకామనపూడి | 103/1 | 0.25 | చెరువు | 3000/- | |
| 4. | పెదకామనపూడి | 49/12 | 0.50 | భూమి | 3000/- | |
| 5. | చినకామనపూడి | 44/3 | 1.05 | చెరువు | 10,000/- | |

**ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి ఆలయ మేనేజర్ వారిచే జరుపబడును
2. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేదా పట్టాదారు పాసుబుక్‌లు హామీగా ఇచ్చి ధరావతు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
3. హెచ్చుపాటదారుడు పాట అనంతరం పాట మొత్తం చెల్లించవలెను (అడ్వాన్స్‌కౌలు మొత్తం)
4. పాటలో పాల్గొనువారు వారియొక్క ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ సమర్పించవలెను
5. మిగతా పాట షరతులు, పాట కాలమందు చదివి వినిపించబడును.

పెదకామనపూడి
ది. 15-5-2025

ఇట్లు :
**ఎస్.కె. కిషోర్**
మేనేజర్

**కోర్టు ప్రకటన**
మహారాజ శ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కోర్టు విజయవాడ
ఓ.ఎస్ నెం: 13/2025

బిట్వీన్ :
జల్లి అనిల్ కుమార్ ... ప్లైంటిఫ్
మరియు
డి1-మైలమూరి సిద్దయ్య మరియు
డి2-దేరంగుల ఏడుకొండలు ...డిఫెండెంట్స్
డి:1, మైలమూరి సిద్దయ్య తండ్రి మైలమూరి పెద కాసిమ్ వయస్సు సుమారుగా 43 సంవత్సరాలు, నివాసం: డోర్ నెం.41-28/3-6, ఆంథోని వీధి, రాణీగారి తోట, కృష్ణలంక, విజయవాడ - 520013, ఎన్టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్: 9704116753.

పై పేర్కొనబడిన దావా నందు 1వ ప్రతివాది/ రెస్పాండెంట్, పై దావా నందు పార్టీగా ఉన్నందున దావా సమన్లు, ప్రత్యామ్నాయ సేవ ద్వారా దావా సమన్లు జారీ చేయండి అని పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు దావా సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ఆర్డర్ వేసినారు. కావున 1వ, రెస్పాండెంట్ అయిన మీరు ది. 27-06-2025 తారీఖు ఉదయం గం. 10.30.ని. లకు పైన తెలిపిన కోర్టు నందు మీరు గాని, మీ వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమును స్వీకరించి కోర్టు వారు ఉత్తర్వులను జారీ చేయుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాయిదా తేదీ: 27-06-2025

ఇట్లు బర్రె శ్రీనివాసరావు, ఎల్.ఎల్.బి
యు. వినయ్ కుమార్ తంబి, బి.కామ్, ఎల్.ఎల్.బి
అడ్వకేట్స్
ప్లాట్ నం.254, ఎల్ఐజి-1, ఊడ కాలనీ, రాజీవ్ నగర్, విజయవాడ-520015.
సెల్ నెం : 8885555337

## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఆధ్వర్యంలో రామాలయం పై దాడి





**పత్తిపాడు,మే 19 (వార్తాప్రభ) :** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షుడు కిల్లాడి బాబ్జి ఆధ్వర్యంలో గొనగాని రామకృష్ణ, కోనేటి రాజబాబు తదితరులు మండల పరిధిలో గల ధర్మవరం గ్రామం,సీతంపేట వీధిలో గల రామాలయాన్ని శనివారం సాయింత్రం అక్రమంగా గునపాలతో పడగొట్టి మత ఘర్షణలకి తెరలేపారని రామాలయం పెద్ద గొర్ల వీరసాంభమూర్తి స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం సాయింత్రం ఫిర్యాదు చేశారు.గత కొద్దిరోజులుగా గుడి పై వైస్సార్ పార్టీ నేతలు కిల్లాడి బాబ్జి,కోనేటి రాజుబాబు తదితరులు కుట్ర పన్నుతున్నారని గత ఏప్రిల్ నెల్లో స్థానిక పోలీస్ స్టేషన్ వారికి పిర్యాదు చేయడం జరిగింది.మత ఘర్షణలు,కుల ఘర్షణలు రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్దిపొందాలని దీనికి రామాలయాన్ని పావుగా వాడుకోవా లని చూస్తున్నారని ఆరోపించారు. పోలీసు వారు తక్షణమే స్పందించి జరిగిన పరిణామాల పై విచారణ జరిపి దోషుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గూడూరు మండలంలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు...



**పెడన,మే 19 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో సోమవారం నాడు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు.ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ పరసా వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గూడూరు మండలం కొత్తపాలెం గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కట్టా శివగంగా అనే మహిళ నుంచి సుమారు 4.5 లీ. నాటు సారా ను స్వాధీన పరుచకొన్నారు. కేసు నమోదు చేసి స్టేషన్ కి అప్పగించడమైనది.ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామ శేషయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ కామర్స్ కళాశాల ప్రారంభోత్సవానికి హాజరైన రిషి యాదవ్



**కూకట్పల్లి, మే 19 (వార్తాప్రభ) :** కార్పొరేట్ కామర్స్ కళాశాల ప్రారంభోత్సవ ఆహ్వాన మేరకు హాజరై ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ అయ్యిన కాలేజీ చైర్మన్ మస్తాన్ యాదవ్ కి పుష్పగుచ్చం అందజేసి రిషి యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిషి యాదవ్ మాట్లాడుతూ అమీర్ పేట మెట్రో స్టేషన్ సారథి స్టూడియో వద్ద కార్పొరేట్ కామర్స్ కళాశాలలో ఇంటర్,ఎంఈసి, సిఇసి, సిఏ, సిఎస్, సిఎంఏ.డిగ్రీ, బీకాం,బి బిఏ,లో అడ్మిషన్లు జరుగుతున్నవన్నారు. అనంతరం అధ్యాపకులు యువతకు విద్యాబుద్ధులు నేర్పి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే కళాశాలకు పేరు ప్రఖ్యాతులు వస్తాయని అన్నారు.

## డాక్టర్ బాణావతు రాజారావుకు ఘన సన్మానం



**విస్సన్నపేట,మే 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్లదవరపల్లి గిరిజన తండా చెందిన బాణావతు రాజారావు జేఎన్టీయూ అనంతపురం డాక్టర్ పురస్కారాన్ని పొందడంతో గిరిజన తండా పెద్దలు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సామాజిక వర్గ పెద్ద మాజీ సర్పంచ్ ధారావత్ శ్రీనివాసరావు పట్టు శాలువాతో సుగంధాది పరిమళాలు పూలదండలతో సన్మానించారు. గిరిజన సామాజిక వర్గంలో పేద ఇంట పుట్టి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నందు ప్రొఫెసర్ ఎం శ్రీనివాసులు పర్యవేక్షణలో క్లౌడ్ కంప్యూటరింగ్ పరిశోధనలో డాక్టరేట్ సాధించిన రాజారాం నేటి యువతకు ఆదర్శమని పుట్టుకతో పేదవాడైన కృషి పట్టుదల అకుంఠిత దీక్ష క్రమశిక్షణతో విద్యను ఆర్జిస్తే ఎవరైనా అత్యున్నత స్థాయికి ఎదగవచ్చని దానికి ప్రత్యక్ష సాక్ష్యం అని ఆదర్శంగా మన రాజారావు నిలిచారని మాజీ సర్పంచ్ చెప్పారు. తాను నాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా తెల్ల దేవరపల్లి గ్రామానికి సేవలందించానని ప్రస్తుతం వైసీపీ గిరిజన నాయకుడుగా పేదల సమస్యలను పరిష్కరిస్తున్నానని ఆయన చెప్పారు. గిరిజన సామాజిక వర్గంలో డాక్టర్ రాజారావు మరిన్ని పరిశోధనలతో ముందుకు వెళ్లాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో ప్రతిష్టంబన తొలగించాలి

● డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డా. బి శీను



**విజయవాడ,మే 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తం గా ఉపాధ్యాయులు బదిలీలు పదోన్నతులు ఏర్పడిన ప్రతిష్టంబన ను తొలగించి సగటు ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా వారి ముఖ్య డిమాండ్లను పరిష్కరించే విధంగా విద్యా శాఖా మంత్రి తో చర్చించి సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని డెమొక్రాటిక్ పి.ఆర్.టి.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ఆధ్వర్యంలో డెమొక్రటిక్ పిఆర్టియు నాయకులు కృష్ణ, గుంటూరు జిల్లాల పట్ట భధ్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు అలపాటి రాజేంద్రప్రసాద్ ని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. ముఖ్యంగా తొమ్మిది రకాల పాఠ శాలల న్యాయ బద్ధమైన ప్రాదాన్యత గల కేటగిరీ లలో అవరోధాలు హేతు బద్ధీకరణ పాయింట్స్ లో అసంబద్ధత విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి తగ్గించాలని మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని సమాంతరంగా తెలుగు మీడియం ఉండాలని కోరుతూ మంత్రి ప్రతి నిధ్యం చేయాలని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. దీనిపై ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ రిజిస్టర్ సంఘాల తో కూడా అధికారుల సమావేశం నిర్వహించే విధంగా గా కృషి చేస్తున్నామని ఉపాధ్యాయుల యొక్క ప్రధాన డిమాండ్లను ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి విద్యా శాఖా మంత్రి దృష్టికి తీసుకువెళతానని వారి ద్వారా న్యాయ బద్దమైన డిమాండ్ పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు జీ.వీ.ఎస్.పెరుమాళ్ జువ్వ జ్ఞానేశ్వర్ రావు, పి నాగ రాజు, కోట సుందర్ రావు, రాఘవ శ్రీను, పి.వి రావు, లక్ష్మణ రాజు, చక్రవర్తి, తది తరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులు మాని ప్రజాసంక్షేమంపై దృష్టి పెట్టాలి - జమ్మలమడక నాగ మణి



**కాకినాడ,మే 19 (వార్తాప్రభ) :** లిక్కర్ కుంభకోణంలో మాజీ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ అయిన ధనుంజయ రెడ్డిని, కృష్ణమోహన్ రెడ్డిలను అరెస్టు చేసి రిమాండుకు పంపడం కూటమి ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి పేర్కొన్నారు. ఈ కేసును సిఐడి నుండి సిట్ కి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.మద్యం అమ్మకాలు పెరిగి నప్పుడు అవినీతి జరుగుతుందా? తగ్గినప్పుడు అవినీతి జరుగుతుందా అనే విషయాన్ని గమనించాలని అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి మీద కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం జగన్ అనుచరులను వేధిస్తుందని గతంలో కూడా మాజీ అధికారులు శ్రీలక్ష్మి ,బీపీ ఆచారిలను కూడా ఇదే మాదిరిగా వేధించారని అయితే వారు ఆ కేసుల నుండి క్లీన్ చీట్ తో బయటికి రావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దిరెడ్డి కుటుంబంపై అటవీ భూముల ఆక్రమణ చేశారనే ఆరోపణపై కేసుల నమోదు చేశారని తర్వాత రికార్డుల ద్వారా అవి పట్టా భూములను తేలినప్పటికీ ఆయన కుటుంబ సభ్యులపై మహిళలపై పూరిత కేసులు బనాయించారని అన్నారు.అదేవిధంగా భోగాపురంలో నిర్మించిన రిసార్ట్లో 51 ఎకరాల అటవీ భూమి ఉందని అనే వారని దాని గురించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్ర పూరిత ధోరణితో కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాం నుండి చంద్రబాబు జగన్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని గతంలో జగన్ పై లక్ష కోట్ల కుంభకోణం అంటూ దుష్ప్రచారం చేశారని దాన్నీ రుజువు చేయలేకపోయారని అన్నారు.తర్వాత జరిగిన ఎన్నికలలో ప్రజలు 151 సీట్లు ఇచ్చి జగన్ ను ముఖ్యమంత్రిని చేశారని అన్నారు.ముఖ్యమంత్రి అయిన కొద్దికాలంలోనే కరోనా కష్టకాలం మొదలైందని అయినప్పటికీ జగన్ ధైర్యంతో కష్టకాలన్నీ ఎదుర్కొని ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆపకుండా వారిని ఆదుకున్నాడని అన్నారు.కరోనా సమయంలో చంద్రబాబు కనీసం రాష్ట్రంలో కూడా ఉండకుండా హైదరాబాదులోనే ఉన్నారని ఆమె గుర్తు చేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చింది. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని చూసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అని అయితే ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కక్ష పూరిత ధోరణిలో వైసీపీ నాయకులపైన గత ప్రభుత్వం లో పని చేసిన అధికారుల పైన మంత్రులపైన అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. ఇకనైనా కక్షపూరిత రాజకీయాలు మాని ప్రజా సంక్షేమం పైన రాష్ట్ర అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి





**కాకినాడ,మే 19 (వార్తాప్రభ) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు,హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సిపిఓ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పెన్షన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు,పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 418 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు వారి అర్జీలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారు అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస అవసరాలు తీర్చేందుకే ఆదర్శ గ్రామ యోజన



**అమలాపురం,మే 19 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక గ్రామీణాభివృద్ధి కార్యక్రమమని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిషాంతి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ నుండి పథకం అమలు విధి విధానాలపై ఎంపీడీ వో లతో ఆన్లైన్లో సమీక్షించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్డు కులాల జనాభా ఎక్కువగా 50 శాతం కంటే ఎక్కువ ఉన్న గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడిందన్నా రు.ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల కనీస అవసరాలు పూర్తిగా తీర్చబడేలా ఈ పథకం ద్వారా సమగ్ర అభివృద్ధి కల్పిస్తారన్నారు. సంస్థాగత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటుగా సామాజిక ఆర్థిక అసమానతలను తగ్గించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. భారత్ నిర్మాణ్, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి పథకాలను ఈ గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు షెడ్యూల్డు కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను కోనసీమ జిల్లాలో 55 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 34 గ్రామాల కార్యాచరణ ప్రణాళికలు ఎంపీడీవోలు సమర్పించారని మిగిలిన గ్రామాలు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సమర్పించాలని ఆదేసించారు.గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య,ఆరోగ్యం, రవాణా, విద్యుత్,గృహ నిర్మాణం వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలన్నారు. సామాజిక భద్రత,జీవనో పాధి నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక చేరిక డిజిటలైజేషన్ వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించడానికి ఒక ముఖ్యమైన ప్రయత్నమని గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సామాజిక సమానత్వాన్ని ఈ సాధించడానికి ఈ ఆదర్శ గ్రామ పథకం ఉపకరిస్తుందన్నారు.

## సత్యా 57వ షోరూం ప్రారంభం



**అమలాపురం,మే 19 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణం లో (పాత నవభారత్ షో రూమ్ లో ) నూతనగా ఏర్పాటు చేసిన సత్యా ఎలక్ట్రానిక్స్ షోరూం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు,భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, చింతలపూడి సత్తిబాబు,ఈసు మేడిచర్ల త్రిమూర్తులు, నమ్మిన,వీరబాబు ఎన్.సురేష్ యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కొమ్ముల సురేష్ ,తిక్కిరెడ్డి వాసు , తిక్కిరెడ్డి సురేష్ , చిక్కాల రవికాంత్ , మొరం దొరబాబు , ఆశెట్టి ఆది బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన నగర పంచాయతీ ఎన్నిక

● ఎన్నికల ప్రెసీడింగ్ అధికారిణి మాధురి



**విస్సన్నపేట,మే 19 (వార్తాప్రభ) :** తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో మంగళవారానికి వాయిదా వేసినట్లు ప్రెసిడింగ్ అధికారిణి ఆర్డీవో మాధురి ప్రకటించారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లకు ఏడుగురు మాత్రమే హాజరయ్యారు అన్నారు. ఎన్నిక నిర్వహించాలంటే 11 మంది హాజరుకావాలని హాజరుకానందున వాయిదా వేయటం జరిగింది అని తెలిపారు.

## వెలగలేరు లో వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మండపము వద్ద మజ్జిగ పంపిణి




**జి.కొండూరు,మే 19 (వార్తాప్రభ) :** మండలంలోని వెలలేరు గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము కళ్యాణ మండపము వద్ద శ్రీ పరంజ్యోతి కల్కి సేవాసమితి, విజయవాడ వారిచే సోమవారం పాదాచారులకు, వాహనదారులకు మజ్జిక పంపిణీ చేశారు.వేసవి ఉష్ణోగ్రత తీవ్రత దృష్ట్యా ప్రజలకు చల్లటి మజ్జిగ అందజేసినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము కళ్యాణ మండపము వద్ద శ్రీ పరంజ్యోతి కల్కి సేవా సమితి విజయవాడ నుంచి 15 మంది సేవకులు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.సుమారు 1000 నుంచి 1100 మంది కి మజ్జిగ పంపిణీ చేశామని సేవా సమితి సభ్యులు తెలియజేశారు.మజ్జిగ స్వీకరించిన పాదచారులు, ప్రయాణికులు, వాహన దారులు వేసవితాపం తీర్చినందుకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు వి.నాగేశ్వరరావు,టి. ఫణీంద్ర, వై.పి.రాధాకృష్ణరాజు,సి హెచ్. గురునాథరావు, ప్రతాప పుల్లయ్య ,పి.ఓంకార మూర్తి, వి.లక్ష్మణరావు, రాము, రామరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ లపై దాడులు ఆపాలి,..... ఎస్ సి సెల్ నేత కన్నమాల డిమాండ్...



**పెనుగంచిప్రోలు,మే 19 (వార్తాప్రభ) :** మాజీ ఎంపీ నందిగం సురేష్ పై కూటమి ప్రభుత్వం కక్షసాధింప చర్యలు మానుకోవాలన్నారు. దళిత నాయకుడు వైఎస్ఆర్సిపిలో సామాన్యుడిగా పేరు తెచ్చుకొని పార్టీ కోసం కష్టపడి తెలుగుదేశం అరాచకాలు ఎదురొడ్డి గతంలో ఎంపీగా పోటీచేసి గెలుపొందినటువంటి వ్యక్తిపై తప్పుడు కేసులను ప్రభుత్వం పెట్టడం అమానుషం, దళిత నాయకులను అణగదొక్కటానికి చేసే కుట్రగా దీన్ని భావించాలి.ఇటువంటి చర్యలు మానుకోకపోతే ప్రజలు కచ్చితంగా కూటమి ప్రభుత్వం కు తగిన బుద్ది చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరిసున్నా. రానున్న రోజుల్లో రెడ్ బుక్ రాజ్యాంగం పట్ల రాష్ట్రవ్యాప్తంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని, రాష్ట్ర వై ఎస్ ఆర్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, పాత్రికేయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు మానుకొని సూపర్ సిక్స్ పదకాలపై దృష్టి పెట్టాలని గుర్తుచేస్తున్నామన్నారు.

## చేయూత ఆధ్వర్యంలో ఉచిత విద్య



**కాకినాడ,మే 19 (వార్తాప్రభ) :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్,చేయూత సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు చేయూత హాస్టల్లో ఉచితంగా విద్య బోధించేందుకు పిల్లల నుండి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఏ ప్రాంతం వారైనా ఈ ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని ఆయన వివరించారు.ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాల్సిన ఆఖరి తేదీగా నిర్దేశించామని రవికుమార్ స్పష్టం చేశారు.అనాధ, నిరుపేద పిల్లలను చదువుకు చేరువ చేయాలన్న ప్రధాన ఆశయంతో ఉచితంగా విద్య, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.2025 -26 విద్యా సంవత్సరానికి ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన వారికి తొలిప్రాధాన్యత,తల్లిని కోల్పోయిన వారికి రెండో ప్రాధాన్యత ,తండ్రిని కోల్పోయిన వారికి మూడో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని,రాత పరీక్ష,ఇంటర్వ్యూల ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని రవికుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తులు పంపేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాల జిరాక్సులు జత చేయాల్సి ఉంటుందని ఇతర వివరాలకు 8639727476, 99899 51788, 9491442220 లలో సంప్రదించాల్సిందిగా రవికుమార్ కోరారు.

## కోతుల బెడద నుంచి రక్షణ కల్పించండి



**కోడూరు, మే 19 (వార్తాప్రభ) :** కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని కోడూరు అంబటి బ్రాహ్మణయ్య కాలనీవాసులు సోమ వారం కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా తమ కాలనీ నందు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇంటి వద్ద గృహ ఉపకరణ వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని, వాటిని మందలించిన ఎడల మనుషులపై ఎదురు దాడి చేసి గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. కోతులు ఎదురు దాడి చేసి గాయపరచడంతో వృద్ధులు,పిల్లల సైతం ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారని తెలిపారు. కావున వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోరారు.

## సి.ఎస్.బి. బ్యాంక్ శుభారంభం



**శేరిలింగంపల్లి,మే 19 (వార్తాప్రభ):**హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సి ఎస్ బి బ్యాంక్ ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సి.ఎస్.బి బ్యాంకు వారి కొత్త బ్రాంచ్ ను ఇక్కడ ప్రాంభించుకోవడం చాల సంతోషకరమైన విషయం అని,ఇక్కడి ప్రాంత వాసులకు ఎంతగానో తోడ్పడుతుంది అని,వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు పనిచేసి వారి మన్ననలు పొందాలని,,వినియోగదారులు దేవుళ్ళ తో సమానం కావున వినియోగదారులకు మంచి సేవలు అందించి వారి మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి అభివృద్ధి చెందాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,గణేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు .

## కోళ్ల వ్యర్ధాలను తరలిస్తున్న వాహనంపై పోలీసులకు ఫిర్యాదు





**జవహర్ నగర్, మే, 19:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం సమీపంలో గల పబ్లిక్ పార్క్ పక్కనే కోడి వ్యర్థాలు ఆటో ట్రాలీ పక్కనే నిలపడం ద్వారా ఉదయం వాకింగ్ కు వస్తున్న ప్రజలకు కోడి వ్యర్థాల ద్వారా దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో జవహర్ నగర్ పోలీస్ సిబ్బందికి, మరియు మున్సిపల్ శానిటైజేషన్ సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన శానిటైజేషన్ సిబ్బంది జవహర్ నగర్ మున్సిపల్ సిబ్బంది కోళ్ల వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించి వ్యర్థాలు తరలిస్తున్న వాహనాన్ని జవహర్ నగర్ పోలీస్ వారికి అప్పగించారు. ఇలాంటి వ్యర్థాలు గాని ఇలాంటి దుర్వాసన వచ్చే పదార్థాలు గానీ ఇలాంటి వాహనాలని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మున్సిపల్ సిబ్బందికి పోలీస్ శాఖ వారికి సమీపంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుజాతనగర్ తహసిల్దార్ గా వి, కృష్ణ ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండలం నూతన తహసిల్దార్ గా వి, కృష్ణ ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అశ్వరావుపేట రెండు సంవత్సరాలు పైగా తాసిల్దారుగా విధులు నిర్వహించారు. ప్రస్తుత తహసిల్దార్ గా ఉన్న శిరీష బూర్గంపాడు బదిలీపై వెళ్లారు నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువపత్రాల అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. అందరూ తమ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

### డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన

## మైనారిటీ నాయకులు



**కుత్బుల్లాపూర్ మే 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు ఆయన సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు డా అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యూమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో పూర్తిస్థాయిలో ప్రజా పాలన!!

- అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉద్యోగ కల్పన ధ్యేయం
- మెగా జాబ్ మేళా ద్వారా 3040 ఉద్యోగాలు కల్పించాం
- సీఎం, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో విజన్ రామగుండం నెంబర్ వన్
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 19 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండంలో పూర్తిస్థాయిలో ప్రజా పాలన నియోజకవర్గ ప్రజలందరికీ చేరువలో కొనసాగుతున్నదని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మెగా జాబ్ మేళా సక్సెస్ విషయాలను, నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ అంశాలను క్లుప్తంగా వెల్లడించారు. కేవలం ఆరు నెలల కాలంలోనే రెండుసార్లు జాబ్ మేళా నిర్వహించి సుమారు 3500 ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించామని సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉద్యోగ కల్పన ధ్యేయంగా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 3040 ఉద్యోగాలు కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం



నియోజకవర్గమును నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, సుజాత, ధీటి బాలరాజు, ముస్తఫా, బాలరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ ఉద్యమంలో కళాకారులదె కీలక పాత్ర
- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగింది
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు





**యాదాద్రి మే 19 (వార్తాప్రభ) :** గజ్జి కట్టి ఆడిన గతికి లేని వాళ్ళమే - బాగోతాలేసిన బతుకు దెరువు లేనివాళ్ళమే, అంటూ నిరుద్యోగ కళాకారులు తమ బాధలను పాట రూపంలో వెలిబుచ్చారు, లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్టలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర క్రియాశీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన వారి బతుకులు ఇంకా వెలుగు రాలేదని త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా బీసీలే వెనుకబడి ఉన్నారని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, త్వరలో ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని నిరుద్యోగుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, ప్రముఖ సంఘ సేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్మించబోయే రికార్డింగ్ స్టూడియోలో నిరుద్యోగ కళాకారులకు ఉచితంగా రికార్డింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నానని, భవిష్యత్తులో సినిమా అవకాశాలు చూపిస్తానని ఆయన అన్నారు, ఏపూరి సోమన్న మాట్లాడుతూ భవిష్యత్తు ఉద్యమంలో తాను అడుగులో అడిగై ఉంటానని హామీ ఇచ్చారు, సభలో ముందుగా రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కళ్ళ ముందు చూపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,శ్రీనివాస్ గౌడ్ అన్నలను సీఎం అప్పాయింట్మెంట్ ఇచ్చేలా కృషి చేయాలని ఆయనని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి మీసాల గణేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనుమోజ్ వెంకటేష్ , నగరగంటి కిరణ్ యాక్షన్ టీం సభ్యులు గజ్వేల్ ప్రతాప్, జువ్వాడి ప్రవీణ్, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి,సలీం, రమేష్, నర్మదా, రమా, మట్టెడ కవిత, కరుణాకర్,శివశంకర్, హరికృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 33 జిల్లాలకు సంబంధించినటువంటి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనర్హం.

# ఇప్పటికైనా కాప్రా ప్రజల నీటి సమస్య తీరేనా...?

**-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జలమండలి**
**- మంజీరా పైప్ లైన్ ద్వారా వస్తున్న మురికినీరు**



**కాప్రా, మే,19:(వార్తా ప్రభ)** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని శ్రీనివాస నగర్ కాలనీ కాప్రా లో పైప్ లైన్ ద్వారా వస్తున్న మంజీరా నీరు కలుషితమై పూర్తిగా మురికి నీరుగా వస్తున్నాయి. ఈ నీటి ద్వారా ప్రజలు ఈ నీరు ఎలా త్రాగాలి ఆ నీరు త్రాగలేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఎన్నిసార్లు జలమండలి దృష్టికి తీసుకెళ్లిన గాని వారు పట్టించుకోవడం లేదు. మనకు వేసవిలోనే పైప్ లైన్ నుండి నీరు ఇలా వస్తే వర్షాకాలంలో ఇంకెలా వస్తాయి నీరు. ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేకపోతే త్రాగడానికి నీరు లేక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారు. కావున జిహెచ్ఎంసి అధికారులు జలమండలి అధికారులు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని గోగిఖర్ శివకుమార్ టీం కాప్రా, మండల మాధురి తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మార్కెట్ల చట్ట సవరణ ముసాయిదా తిరస్కరించండి



**తొర్రూర్ మే 19 (వార్తా ప్రభ)** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణ ముసాయిదాను భారత రైతాంగం తిరస్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్ లో నేడు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేయం)కరపత్రం నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు తన పండించిన పంటకు చట్టం తేవడంలో నరేంద్ర మోడీ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు తన పండించిన పంటలకు మార్కెట్లో అమ్ముకోవడానికి ఉన్న వ్యవస్థను మార్చి అదానీ,అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ధర నిర్ణయంలో గాని, తూకాలలో జరిగే అక్రమాలను గాని, పండించిన పంటకు డబ్బులు కొనుగోలుదారు ఇవ్వకుంటే అడిగే హక్కు లేకుండా చట్ట సవరణ ముసాయిదా ఉందని ఆరోపించారు. ఇప్పటికే పుటేడు కష్టాలలో దినదిన గండంగా బతుకుతున్న రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతూ అక్కడ రైతులకు నిలువ దోపిడి తప్పదా అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈనెల 20న నిరసన ప్రదర్శనలు, జూన్ 9న గ్రామీణ భారత్ బంద్ లు జయప్రదం చేయాలని వీరన్న పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ మాల్ మాస్ లాంటి డివిజన్ నాయకులు ఊడుగుల రాములు జక్కుల యాకయ్య గద్దల వెంకటయ్య గజ్జి యాకయ్య దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర సదస్సు



**ఇబ్రహీంపట్నం, మే 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం లోని వీరాంజనేయ మినీ ఆటో ట్రక్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ , ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు ఎం సురేష్ వర్మ , నాగరాజు , రాము శ్రీనివాసరావు ప్రసాద్ కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉపాధి కల్పనలో భాగంగా వెహికల్ కొనుగోలుకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రవాణా రంగంలో ట్రాఫిక్ నిబంధనల పేరుతో వేల రూపాయల పెనాల్టీలు వేస్తున్నారని అరాకరా తోలిన ఆ డబ్బులు ఫైన్స్ కట్టలేక రవాణా రంగంలో కార్మికులకు కుదేలవుతున్నారని ఆ ఫైన్స్ తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మోటార్ రవాణా రంగ కార్మికులకు అండగా ఉండాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం న్యాయ సంహితా పేరుతో రవాణ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చిందని హిట్ అండ్ రన్ కేసు ఉరితాడులా మారిందన్నారు. రవాణా రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ రాష్ట్ర సదస్సులో చర్చిస్తుందని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అమ్మ ప్రేమను, బాధ్యతను పంచిన మనాలి!!

- యువతి వివాహానికి నూతన వస్త్రాలు, ఆర్థిక సహాయం
- ఎమ్మెల్యే ఆత్మసంతృప్తికై వందలాది సేవా కార్యక్రమాలు
- రామగుండం ప్రజలంతా మా కుటుంబం
- మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 19 (వార్తాప్రభ ప్రతినిధి)**అమ్మ ప్రేమను, బాధ్యతను పంచి మానవతా హృదయాన్ని చాటుకున్నారు మనాలి ఠాకూర్. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని వసంత నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద యువతీ వివాహానికి హాజరై నూతన పెళ్లి వస్త్రాలు, ఆర్థిక సహాయం అందజేశారు మనాలి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆత్మసంతృప్తికై వందలాది సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రామగుండం ప్రజలంతా మా కుటుంబం అని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా సమస్యను పరిష్కరించి వారిని అక్కున చేర్చుకునే గొప్ప మనసున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అని ప్రశంసించారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనలో ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ మే 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ, విప్ కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని ప్రపంచానికి చాటిన మహా యోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి,సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, నదీమ్ రాయ్, మోహన్ రెడ్డి, బాల మల్లేష్, విజయ్ హరీష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ చైర్మన్ అన్నోజు భానురి కృష్ణమాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

*వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం.*



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరంగర్ దగ్గర ట్రాఫిక్ మళ్లింపులు

**రంగారెడ్డి, మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** రాజేంద్రనగర్ సర్కిల్ ఆరంగర్ వద్ద రైల్వే వంతెన కింద దుర్గా నగర్ నుండి ఆరంఘర్ వైపు వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి... దీని కారణంగా ఎల్బీనగర్ నుంచి మెహదీపట్నం వెళ్లే దారిలో ప్రధానంగా దుర్గా నగర్ నుండి ఆరాంఘర్ వైపు వచ్చే వన్ వే ట్రాఫిక్ ను 15 రోజులపాటు కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డు, కాలేజీ గేట్ మీదుగా ద్వారా ట్రాఫిక్ మళ్ళించారు.

# ఎడిటోరియల్

## బొత్సన్న పెద్దరికంపై వైసీపీలో కొత్త చర్చ ?

వైసీపీలో సీనియర్లకు కొదవ లేదు. పైగా వారంతా వైఎస్సార్ తో కలసి పనిచేసిన వారు. అందులో చాలా మంది జగన్ ని అనుసరిస్తూ వైసీపీలో కొనసాగుతున్నారు. అలాంటి వారిలో శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఒకరు. వైసీపీలో మిగిలిన నాయకుల తీరు వేరు, బొత్స తీరు వేరు అని అంటారు.బొత్స ఉమ్మడి ఏపీకి పీసీసీ చీఫ్ గా పనిచేశారు. పైగా ఆయన రాజకీయంగా విశేష అనుభవం కలిగిన వారు, ఉత్తరాంధ్రాలో బలమైన బీసీ నేతగా ఉన్నారు. సీఎం రేసులో కూడా ఆయన పేరు నలిగింది. ఇలా బొత్స అంటే వైసీపీ వంటి ప్రాంతీయ పార్టీ కంటే కాస్తా ఎక్కువే అన్న భావన ఉంది. అయితే రాజకీయాల్లో సర్దుబాట్లు ముఖ్యం కాబట్టే బొత్స వైసీపీలో కొనసాగుతున్నారు అని అంటారు.ఇక జగన్ సైతం బొత్సకు ఇవ్వాల్సిన మర్యాదను గౌరవాన్ని ఇస్తున్నారు అన్నది తెలిసిందే. బొత్సను ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ గా నియమించారు. వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఆయన కూడా ఒక మెంబర్ గా ఉన్నారు. దాంతో పాటు ఉత్తరాంధ్రాలో ఆయన హవా సాగుతోంది.ఈ నేపథ్యంలో బొత్స ఇటీవల కాలంలో మొత్తం వైసీపీ తరపున బాధ్యత తీసుకుని మాట్లాడుతున్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తునని ఆయన పవర్ ఫుల్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఆయన గట్టిగానే విమర్శిస్తున్నారు. వైసీపీలో కమిటీల నియామకాల విషయంలో కూడా ఆయన దిశా నిర్దేశం చేస్తున్నారు.ఒక విధంగా వైసీపీలో పెద్దగా ఆయన ఉంటున్నారు. వైసీపీలో ఈ రోజు చూస్తే సీనియర్లు చాలా మంది తెర వెనక్కి పోతున్నారు. అనేక మంది మీద కేసులు ఉన్నాయి. చాలా మందికి కేసులు పెడతారేమో అన్న భయం ఉంది. దాంతో సైలెంట్ గానే ఉంటున్నారుచిత్రమేంటి అంటే బొత్స మీద ఇప్పటిదాకా ఏ కేసూ లేదు. ఆయన మాత్రం కూటమి మీద దూకుడుగానే విమర్శలు చేస్తున్నారు. వైసీపీలో అత్యంత సీనియర్ నేతలలో ఒకరుగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారి మీద కూడా కేసుల ఉచ్చు బిగుస్తోంది.ఈ క్రమంలో వైసీపీ తరపున పెద్ద గొంతుకగా బిగ్ సౌండ్ చేసే వారిగా బొత్స ఒక్కరే కనిపిస్తున్నారు అని అంటున్నారు. వైసీపీలో జరుగుతున్న పరిణామాలు నేతల వరస అరెస్టులు ఇక అధినాయకత్వం దాకా కూడా ఈ అరెస్టుల వ్యవహారం రాబోతోంది అని వార్తలు వస్తున్న క్రమంలో బొత్స క్రియాశీలత్వం మీద కొత్త చర్చ సాగుతోంది.బొత్స మీద పెద్ద భారాలు మోపుతారా లేక ఆయనే వాటిని తీసుకుంటారా అన్నదే ఆ చర్చట. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ రాజకీయ సంక్షోభంలోకి వెళ్ళబోతోంది అన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఒకవేళ జగన్ కనుక అరెస్టు అయితే పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళేది ఎవరు అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. సీనియర్లతో కమిటీ వేస్తారా లేక బొత్స వంటి వారికే బాధ్యతలు అందుతాయా అన్నది కూడా చర్చగా ఉంది. చూడాలి మరి బొత్సన్న రాజకీయ దూకుడు వెనక ఏమి ఉందో ఏమిటో అన్నది.

## పుచ్చలపల్లి సుందరయ్య కు నివాళు లర్పించిన కొండపల్లి సిపిఎం శ్రేణులు



ఇబ్రహీంపట్నం మే 19(వార్తా ప్రభ ప్రతినిధి): ఉద్యమమే ఊపిరిగా – ఆశయమే గీటురాయిగా – జీవించిన ఆదర్శ కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా కొండపల్లి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండపల్లి సిపిఎం పట్టణ కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ పీడిత ప్రజల ఆశాజ్యోతి , భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, ఉత్తమ పార్లమెంటేరియన్ , నిస్వార్థ ప్రజా సేవకుడు, పేద ప్రజలకు తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, నివసించేందుకు ఒక ఇళ్ళు ప్రతి పేదవాడికి ఉండాలని ఆకాంక్షించిన నిస్వార్థనేత సుందరయ్య తన యావదాస్తులు పేద ప్రజలకు పంపిణీ చేశారని, కరువు కాటకాలు వచ్చినప్పుడు గన్నవరం ప్రాంతంలో ఒక రూపాయికి బియ్యం పేదలకు అందించారని , గంజి పేదలకు పంపిణీ చేసి రిజర్వాయర్ కాలువలు చెరువులు కుంటలు వాగులు చేసిన ఘన చరిత్ర సిపిఎం గా సుందరయ్య నాంది పలికిందని అన్నారు.నేటి రాజకీయాలకి ఆదర్శ నేత సుందరయ్య అన్నారు. గన్నవరం ప్రాంతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సుందరయ్య గుర్తుగా ప్రభుత్వాలు ఒక స్మారక చిహ్నం ఆయనకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కొండపల్లి వివిధ ప్రాంతాల్లో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి టౌన్ కమిటీ సభ్యులు ఎ విట్టల్ రావు , వి మురళీమోహన్ , ఎస్కే భాషా , బాడిస వెంకటేశ్వరరావు ,ఎల్ పార్వతి , కే బేబీ సరోజినీ, కే నారాయణ , ఎన్ ప్రకాష్, వై వెంకటేశ్వరరావు,పి కామేశ్వరరావు,కే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏముంది! నేస్తం!!



శాంతి లేని స్థలంలో
కాంతి లేని పథంలో
ఏముంది! ఫాయిదా
భ్రాంతి ఉన్న బ్రతుకులో
పూలు లేని తోటలో
తీపి లేని ఊటలో
ఏముంది! ఉపయోగం
స్థిరం లేని మాటలో
రాజు లేని కోటలో
నీరు లేని ఏటిలో
ఏముంది! గొప్పతనం
స్ఫూర్తి లేని ఆటలో
మంచి లేని మనిషిలో
మమత లేని మనసులో
ఏముంది! చక్కదనం
నవ్వు లేని ముఖంలో

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580

# మక్కా లో రాష్ట్రం మరియు దేశం కోసం ప్రార్థించండి- హాజీ హసన్ బాష



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గంలో షాజహూర్ ముసాఫిర్ ఖానా వద్దనుండి రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో 98 మంది హజ్ యాత్రకు ఆదివారం బయలుదేరారు. హజ్ యాత్రకు బయలుదేరిన బస్సులకు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష జెండా ఊపి యాత్రను ప్రారంభించారుఈ సందర్భంగా చైర్మన్ హసన్ భాష మాట్లాడుతూ హజ్ యాత్రకు కావలసిన అన్ని వసతులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. హజ్ యాత్రకు బయలుదేరిన యాత్రికులు మక్క మదీనా నగరాల్లో అన్ని వసతులతో ఉండే ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే అక్కడ హజ్ విధులను నిర్వహించి తిరిగి నగరానికి వచ్చేవరకు వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హసన్ భాషా అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి కూడా అక్కడ ప్రార్థించాలని అన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ మాట్లాడుతూ మహా ప్రవక్త మహమ్మద్ 63 సంవత్సరాల జీవితం గడిపిన పవిత్రమైన మక్కా మదీనా నగరాలని సందర్శించే అవకాశం మీకు రావడం చాలా గొప్ప విషయమని ఇది కేవలం అల్లా కృపా అని అన్నారు .ఇస్లామియా ముఖ్య విధుల్లో హజ్ ఒక విధి అని ఇది కేవలం ప్రార్థనే కాకుండా సమైక్యతను చాటే కార్యక్రమమని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రం గురించి మరియు దేశం గురించి అలాగే రాష్ట్ర అభివృద్ధి గురించి ప్రార్థించాలని మొహమ్మద్ ఫతావుల్లా అన్నారు . తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ మాట్లాడుతూహజ్ యాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు యాత్రికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ సలాం, మౌలానా సత్తార్ ఖాన్ , హాఫీజ్ అన్వర్ అలీ ,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా తెలుగుదేశం పార్టీ నాయకులు అన్సార్, రజావుల్లా, ఫైజాన్ ,తాజుద్దీన్,ఇమ్రాన్, కరిముల్లా, సుభాని, అమానుల్లా,షేక్ సుభాని, బడేషా తదితరులు పాల్గొన్నారు.

# అయిదు వారాలుగా కొనసాగుతున్న హరివిల్లు ఫౌండేషన్ వారి మజ్జిగ పంపిణీ సేవ



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవికాలం మొదలైన దగ్గరనుండీ ప్రతి ఆదివారం విజయవాడ నగరంలోని ఒక ప్రధాన కూడలిలో దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవ చేస్తున్న హరివిల్లు ఫౌండేషన్ సేవా సంస్థ వన్ టౌన్, కెనాల్ రోడ్డులోని రథం సెంటర్ లో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురుప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చాలా చోట్ల మజ్జిగ పంపిణీ చేస్తున్నా, ప్లాస్టిక్ రహిత విజయవాడ అనే స్పూర్తితో హరివిల్లు ఫౌండేషన్ వారు మజ్జిగ పంపిణీకి ప్లాస్టిక్ గ్లాసులను వాడకుండా సాంప్రదాయపరమైన స్టీలు గ్లాసులలోనే మజ్జిగ పంపిణీ చేస్తుండటం అభినందనీయమన్నారు. ఇటువంటి వినూత్న ఆలోచన చేసిన హరివిల్లు ఫౌండేషన్ తమ వంతుగా కొంతవరకయినా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టడం హర్షణీయమని అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూతమ ఫౌండేషన్ చేస్తున్న నిరంతర సేవాకార్యక్రమాలే కాకుండా ప్రతి వేసవికాలం ప్రారంభం నుండి వేసవి పూర్తయ్యేవరకూ ప్రతి వారం విజయవాడ నగరంలోని ఒక ప్రధాన కూడలిలో మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని గత రెండేళ్లుగా చేస్తున్నామని, తాము చేస్తున్న నిస్వార్థ సేవాకార్యక్రమాలను చూసి కొంతమంది దాతలు కూడా వారి సహకారం అందజేస్తున్నారని వారికి తమ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియచేశారు. ఈరోజు జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలోఫౌండేషన్ సహాయ కార్యదర్శి యు.కనకారావు, కోశాధికారి ఎమ్.రవి కుమార్, వి.శేఖర్ బాబు, బి.చంటి, ఇర్షాద్, అప్పలరాజు, కె.శ్రీనివాసరావు, పి.త్రినాథ్, నజీర్ మొహమ్మద్, గురురాజ్, పి.లక్ష్మణరావు, శ్రీమతి.శ్యామల, శ్రీమతి. విజయశాంతి, కుమారి.యష్మిత తదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.

# ఆర్టీసీ కాలనీలో సమస్యలు తీర్చాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించిన గడ్డం రాంబాబు యాదవ్



**జగ్గయ్యపేట మే 19 (వార్తప్రభ)** పట్టణం లోని బి కన్వెన్షన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్టీసీ కాలనీలో సమస్యలు తీర్చాలని పట్టణ పౌరుడు గడ్డం రాంబాబు యాదవ్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశా కి మరియు స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు అలల్లాడుతున్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా మా సమస్యలు తీర్చే నాధుడే కరువయ్యారు పెద్దలైన అధికారులు నాయకులు స్పందించి మా ఈ క్రింది సమస్యలు తీర్చగలరని కోరారు. 1. పట్టణంలోని ఏడో వార్డు ఆర్టీసీ కాలనీలో కొన్ని గృహాలకు మున్సిపల్ మంచినీరు సరఫరా అవడం లేదు. పెద్దలు గమనించి అక్కడక్కడ వీధి కులాయిలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. 2. ఆర్టీసీ కాలనీలోని సర్వేనెంబర్ 330/3లో ఇంటూరి నరసింహారావు ఇంటి వద్ద నుండి గద్దల ఎల్లయ్య ఇంటి వరకు అవకాశం ఉంటే సీసీ రోడ్డు నిర్మాణం చేయాలనీ లేనిచో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. 3. పోస్ట్ మాన్ ముకుందరావు ఇంటి వద్ద నుండి ఉప్పెజాలయ్య ఇంటి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరడమైనది. 4. ఆర్టీసీ కాలనీలో 70 లక్షల రూపాయల యంపి నిధులతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రైవేట్ వ్యక్తుల చేతిలో నుండి మున్సిపల్ వారు స్వాధీన పరుచుకొని మున్సిపాలిటీ వారికి ఆదాయం చేకూరేలా చర్యలు తీసుకోగలరు అని కోరారు. 5. ఉమ్మడిశెట్టి సాంబశివరావు ఇంటి వద్ద నుండి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వరకు గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సీసీ రోడ్డును త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోగలరు అని జిల్లా కలెక్టర్ ని కోరారు. 6. పట్టణంలోని సర్వేనెంబర్ 153లో నూతన భవనాలు నిర్మించడం వల్ల మున్సిపాలిటీకి ఆదాయం చేకూరింది కానీ మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా పై మున్సిపాలిటీ వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కావున సర్వేనెంబర్ 153 లో గల భవనాలకు మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా కోరారు. 7. పట్టణంలోని ప్రజలు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి లో వోల్టేజ్ సమస్యను తీర్చగలరని. 8. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వేపల వాగు ప్రక్షాళన చేపట్టాలని. 9. పట్టణంలోని సర్వేనెంబర్ 330 /1నుండి 330/6 వరకు సర్వే నెంబర్లో గల ప్లాట్లను ప్రభుత్వ వారు రిజిస్ట్రేషన్లు నిలుపదల చేసి ఉన్నారు. వీటిపై సరైన నిర్ణయం తీసుకోగలరని. 10. ఆర్ టి సి కాలనీలోని గృహాలు రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు గడ్డం రాంబాబు యాదవ్ తెలియజేసారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఏపియంపిఏ జగ్గయ్యపేట కమిటీ వినతి



**జగ్గయ్యపేట, మే 19(వార్తప్రభ)**జగ్గయ్యపేట పట్టణం బి కన్వెన్షన్ హాల్ నందిగామ రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ కి ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్(ఏపియంపిఏ) జగ్గయ్యపేట కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అర్జి యూనియన్ నేతలు ఇచ్చారు. ఏపియంపిఏ అధ్యక్షులు కాకరపర్తి రమేష్ ,కార్యదర్శి గడ్డం రాంబాబు కలెక్టర్ తో మాట్లాడుతూ కొత్త అక్రిడేషన్ కార్డులను ఈ నెలాఖరు లోగా ఇవ్వా లని, జర్నలిస్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాలకు 20కి.మీ.ల పరిధిలో పట్టణాలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 1/3 చార్జీతో ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.జిల్లా కి సరిహద్దు గా తెలంగాణ ప్రాంతం ఉంది.ఏపి.యస్.ఆర్.టి.సి బస్సులలో సరిహద్దు రాష్ట్రంలో సుమారు 25 కిలోమీటర్ల మేర ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆగిపోయిన రైల్వే పాస్ లను వెంటనే పునరుద్దరించాలని కోరారు.పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలు అంద చేయాలని, జగ్గయ్యపేట పట్టణంలో మరియు మండలాల కేంద్రాల పరిధిలో ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం కోసం మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటం కోసం మీడియా పాయింట్ కోసం స్థలాన్ని కేటాయించాలని , అవసరమైన భవనాలు ఇతర సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.జర్నలిస్టుల హెల్త్ స్కీం ద్వారా విజయవాడ లో గల ప్రైవేటు హాస్పిటల్స్ లో వారి కుటుంబానికి ఉచిత ట్రీట్మెంట్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కార్పోరేట్ మరియు ప్రైవేటు స్కూల్స్, కాలేజిలలో ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు వృత్తి అవసరాల నిమిత్తం ప్రోత్సాహకాలుగా ప్రభుత్వం సబ్సిడీ తో కూడిన రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని, 50సం.లు నిండి, 25 సంవత్సరాల అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్టు లకు ఫించన్ సౌకర్యాని కల్పించాలని కోరారు. జర్నలిస్టుల వాహనాలకు ఉచిత టోల్ గేట్ సౌకర్యాన్ని కల్పించాలనిమరణించిన జర్నలిస్టు కుటుంబాని కి మట్టి ఖర్చుల నిమిత్తం 25,000 రూపాయలను,చంద్రన్న భీమా ద్వారా రెండు లక్షల రూపాయలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపియంపిఏ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాశ రావు, జిల్లా సభ్యులు యం మల్యాద్రి(వంశీ), జిల్లా పిఆర్ఓ మెటికల శ్రీనివాసరావు,స్థానిక కమిటీ సభ్యులు బేతు రంగా, తాళ్ళూరి దుర్గారావు, శ్రీ రామ్ సింగ్, కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**ఇబ్రహీంపట్నం, మే 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం – ఛత్తీస్ గఢ్ జాతీయ రహదారిపై కొండపల్లి శాంతి నగర్ ఆర్ఎక్స్ 100 రెస్టారెంట్ అండ్ బార్ ఎదుట సోమవారం జరిగిన ప్రమాదంలో టీడీపీ ఎస్టీ సెల్ కార్యకర్త మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం కొండపల్లి ఎస్టీ కాలనీకి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ కార్యకర్త కంపా సాంబయ్య (59) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం అతను కొండపల్లి నుంచి జి.కొండూరు వైపు వెళ్తున్నాడు. భారీ వర్షానికి శాంతి నగర్ ఆకువాని చెరువు నుంచి వచ్చిన నీరు రహదారిపై భారీగా నిలిచిపోయింది. వర్షం నీటిని తప్పించుకుంటూ కుడి వైపునకు రావడంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడింది. ఆటో నడుపుతున్న సాంబయ్య తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం అతన్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**జగ్గయ్యపేట మే 19 (వార్తప్రభ)** పట్టణం "బి" కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఏర్పాటు చేసిన వేదిక నందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి పాల్గొని ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి ఆ అర్జీలను పరిష్కార మార్గం చూపే విధంగా తగు డిపార్ట్మెంటులకు పంపడం జరిగినది.

## గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని



**కనిగిరి మే 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజ, శ్రీమతి బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, శ్రీమతి దొరసాని దంపతుల కుమారుడు చిరంజీవి వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## జిల్లా అధికారుల ఎదుట కన్నీటి పర్యంతమైన మహిళ.



**మచిలీపట్నం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో మోపిదేవి మండలం పెదప్రోలు సచివాలయం పరిధిలో నివసిస్తున్న శ్రీలక్ష్మి అనే మహిళ అధికారుల ఎదుట కన్నీటి పర్యంతమైంది. గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి సమస్య లేకుండా ఉన్న పొలానికి కొన్ని రోజుల నుంచి తన పొలంలోనికి దారి లేదంటూ కొంతమంది స్థానికులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళ వాపోయింది. కావాలనే సర్వే పేరుతో తనను హైదరాబాదు నుండి పెదప్రోలు పిలిపించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపింది. శ్రీలక్ష్మి పొలం లోనికి వెళ్లడానికి దారి లేదని తన సమస్యను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో అధికారులకు ఫిర్యాదు చేసింది. తన సమస్యను కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వివరిస్తూ కన్నీటి పర్యంతమైంది. పొలానికి పరిష్కార మార్గం చూపాలని అధికారులను వేడుకుంది.

## భావితరాలకు ఆదర్శ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య.



**జగ్గయ్యపేట మే 19 (వార్తప్రభ)** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సుందరయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూపుచ్చలపల్లి సుందరయ్య 20 సంవత్సరాల పాటు పార్లమెంట్, శాసనసభ సభ్యుడిగా కొనసాగారని, ఆయన పార్లమెంట్ కి సైకిల్ పై వెళ్లన ఆదర్శ నాయకుడని, పేద ప్రజలకు కొన్ని వందల ఎకరాలు ఆయన సొంత ఆస్తి పంచిపెట్టిన మహానుభావుడు సంతానం కలిగితే స్వార్థం ఏర్పడిందని సంతానము కలగకుండా ఆపరేషన్ చేయించుకున్న నిస్వార్థ ప్రజా సేవకుడు, కమ్యూనిస్టు సిద్ధాంతం తూచా తప్పకుండా పాటించిన మహానుభావుడు రెడ్డి కులములో పుట్టినప్పటికి రెడ్డి అనే పదము తీసివేసి తన పేరును సుందరయ్య గా మార్చుకున్నారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి ఉద్యమాన్ని నడిపి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి ఇచ్చిన మహానుభావుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, పుట్టం పుల్లారావు, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన సుబ్బారావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, జె వెంకటరావు, షేక్ మీరా సాహెబ్, పుట్టం హనుమంతరావు, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు గురైన కార్మికులకు,రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలి

### దేవాలయ భూములలో నివాసముంటున్న వారికి శాశ్వత హక్కులను కల్పించాలి - సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట మే 19 (వార్తప్రభ)** పట్టణం బి కన్వెన్షన్ హాల్ నందు జిల్లా స్థాయిగా నందిగామ రెవెన్యూ డివిజన్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీషా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని మాజీ మంత్రి,తెదేపా జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం,స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) సమక్షంలో కలెక్టర్ కి జగ్గయ్యపేట పట్టణ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రధానంగా టిట్కో ఇండ్లను లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలి. టిట్కో ఇండ్లపై ప్రభుత్వం తీసుకున్న రుణాలను బ్యాంకులకు వెంటనే చెల్లించాలి. దేవాలయ స్థలాలో ఏళ్ళ తరబడి ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ ని కొనసాగించాలి. అభ్యంతరం లేనటువంటి సర్వే నెంబర్ 158 యన్.జి.ఓ కాలనీలోని స్థలాలను మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో లాక్ ని తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకొనేలా చర్యలు తీసుకోవాలి. యన్.జి.ఓ కాలనీ మీదుగా కోదాడ నుండి ఆర్.టి.సి కాలనీ వరకు నూతన రోడ్డును ఏర్పాటు చేయాలి. కోదాడ రోడ్డు మరియు విజయవాడ రోడ్డు లో నూతనంగా ఇండ్లు నిర్మించుకుంటూ డెవలప్ మెంట్ అవుతున్న ప్రాంతంలో మున్సిపాలిటీ రోడ్లు, డ్రైనేజీ,త్రాగునీరు సౌకర్యాన్ని ప్రజా అవసరం కోసం కల్పించాలని. ఇప్పటికే సుమారు 2000 మంది ఇండ్ల స్థలాల కోసం అర్జీలు దాకలు చేసిన పట్టణంలో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్ల ఇండ్ల స్థలాలను,కాలనీ లను వెంటనే అందించాలని. ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాని ఇవ్వాలని. అల్ట్రా టెక్,రాంకో సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదాల మరణించిన, క్షతగాత్రులైన కార్మికులకు,కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదానికి నష్టపోయిన మిర్చి రైతులను,తుఫాను మరియు గాలి వాన ప్రమాదాలలో ప్రభుత్వం నుండి వెంటనే ఆర్థిక సహాయాన్ని ప్రకటించి వారిని ఆదుకోవాలని కోరారు. మున్నేరు,పాలేరు పై గల రాకపోకల కోసం పాడైన బ్రిడ్జిల స్థానంలో నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని. పొల్యూషన్ నివారణ కోసం పట్టణంలో ఆన్ లైన్ మానిటరింగ్ స్క్రీన్ సిస్టం ను ఏర్పాటు చేయాలి. పొల్యూషన్ నివారణ,పర్యావరణ రక్షణ కోసం జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గ ప్రాంతంలో కోటి మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా కర్మాగారాల వారి పై చర్యలు తీసుకోవాలి. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్న కారణంగా రేషన్ షాపుల నుండి 9 రకాల సరుకులను తక్కువ ధరకి అందించాలి. మురికివాడలలో తొలగించిన ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల స్థానంలో నూతనంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని. కొత్త ఫించన్ కోసం లబ్దిదారులను గుర్తించి వారికి ఫించన్ ని అందించాలని కోరారు. మరియు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ని ట్రామా కేర్ వంద పడకలుగాను, చిల్లకల్లు గ్రామంలో కూడా ప్రభుత్వ హాస్పిటల్ ని ఏర్పాటు చేయాలని. ఇయస్ఐ హాస్పిటల్ కి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ని సిపిఐ పార్టీ జగ్గయ్యపేట పట్టణ సమితి బృందం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి సభ్యులు షేక్ అసదుల్లా,మెటికల శ్రీనివాసరావు,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల మహిళా సంఘం అధ్యక్షురాలు పై జిల్లా ఎస్పీకు ఫిర్యాదు



**మచిలీపట్నం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల కాలంలో వివాహిత మహిళలు పోలీసులను న్యాయస్థానాలను ఆశ్రయించకుండా ప్రైవేట్ మహిళా సంఘాలను, ప్రైవేటు హ్యూమన్ రైట్స్ సంఘాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదును చూసుకొని కొందరు మహిళల వద్దనుండి లక్షల్లో డబ్బులను వసూలు చేసి మోసానికి పాల్పడుతున్నారు. మచిలీపట్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో పెడనకు చెందిన భట్టా పావని హ్యూమన్ రైట్స్ అల్ ఇండియా మహిళ అధ్యక్షురాలు అమ్మిరెడ్డి రజనీపై జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుకు ఫిర్యాదు చేసింది. భట్టా పావని భర్త శివగంగ సుబ్బారావు వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తననూ వదిలేసాడని తెలిపింది. తనకు న్యాయం చేయాలంటూ పావని మచిలీపట్నం గాంధీనగర్ లో ఉన్న హ్యూమన్ రైట్స్ ను ఆశ్రయించింది. హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు తన ఫిర్యాదు స్వీకరించి రసీదు ఇచ్చింది. అయితే పావని భర్త వద్దనుండి రజిని డబ్బులు తీసుకుని అక్రమ సంబంధం ఉన్న మహిళ తో ఉంటాడని నిర్ధారించి తనకు అన్యాయం చేసిందని మహిళా వాపోయింది. హ్యూమన్ రైట్స్, మహిళా సంఘం ముసుగులో పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలకు సమాంతరంగా వ్యవస్థను నడుపుతున్న అమ్మిరెడ్డి రజిని బాధితులకు రిజిస్ట్రేషన్ రిసీప్టులు లు కూడా ఇస్తుందంటూ ఆరోపించింది మహిళ. ఎటువంటి అర్హత లేకపోయినా హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా, మహిళా సంఘం అధ్యక్షురాలు అని చెప్పుకుంటూ బాధితుల దగ్గర నుండి డబ్బులు వసూల్ చేస్తుందని బాధితురాలు పావని ఆరోపించింది. పోలీస్ స్టేషన్లకు ,న్యాయ స్థానాలకు బాధితులను వెళ్ళనివ్వకుండా మోసానికి పాల్పడుతూన్న హ్యూమన్ రైట్స్, మహిళా సంఘం అధ్యక్షులు అమ్మిరెడ్డి రజిని పై కృష్ణా జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపించాలని మహిళా జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మహిళల బలహీనతలను ఆసరాగా తీసుకొని న్యాయం చేస్తామంటూ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తూ నిలువెత్తు దోపిడీకి పాల్పడుతున్న నకిలీ హ్యూమన్ రైట్స్ ,మహిళా సంఘాల పై పూర్తి విచారణ చేసి నిజానిజాలను ప్రజలకు తెలియజేయాలి.

## అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలి - రాయన భాగ్యలక్ష్మి, మేయర్

### అగ్ని ప్రమాదం జరిగితే సమయస్ఫూర్తితో వ్యవహరించాలి- ధ్యానచంద్ర, కమిషనర్





**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆదేశాల మేరకు అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు, ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వంటి విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజలను ప్రమాదానికి గురికాకుండా ఉండేందుకు ప్రమాదంలోకి దూసుకు వెళ్లే ఫైర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని. పనిచేసే కార్యాలయంలో కానీ ఇంట్లో కాని అగ్ని ప్రమాదం జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలను మార్క్ డ్రిల్ ద్వారా వీఎంసి సిబ్బందికి తెలియ చేయడం ద్వారా అగ్ని ప్రమాదం ఎప్పుడు జరిగిన వారికి వారి ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని అవగాహన వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, ముఖ్యంగా విజయవాడ నగరపాలక సంస్థ రికార్డు కీపర్, సిబ్బంది ముఖ్యంగా తెలుసుకోవాలని ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకునే అవగాహన వాళ్ళకు ఉండాలని వారి చేత మోక్ డ్రిల్లో మంటల ఎలా ఆర్పాలి వంటి విషయాలని వారి చేత చేయించారు. సిబ్బంది కూడా వారి కుటుంబ సభ్యులతో ఈ విషయాలని పంచుకుంటూ అగ్నిప్రమాదం జరగకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైయర్ సిబ్బంది కమిషనర్ గారి ఛాంబర్ వద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ అలారం ద్వారా వచ్చే ధ్వని వినిన వీఎంసి సిబ్బంది వెంటనే బయటికి వచ్చేయాలని, రూములో పొగలు కమ్మేస్తే పాకుకుంటూ బయటికి రావాలని, భవనంలో కింద వైపు మంటలు వ్యాపిస్తే డాబా పైకి వెళ్లాలని, డాబా పైకి ఎక్కిన బాధితులను ఫైర్ సిబ్బంది నిచ్చెన, తాడు ద్వారా వారిని మోసుకుంటూ ఎలా తీసుకు వస్తారు, ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఎలా ఆర్పుతారో అంబులెన్స్ ద్వారా వారికి దగ్గరలోని హాస్పిటల్ కి ఎలా చేరుస్తారు వంటి విషయాలను సిబ్బందికి చూపించారు. కేవలం పనిచేసే కార్యాలయాలోనే ఉన్నాయి కాకుండా ఇంటి వద్ద అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, గ్యాస్ సిలిండర్ లీక్ అయితే తడి టవల్ లేదా దుప్పటితో చుట్టేస్తే మంటలు ఆరిపోతాయని, కళాయిలో మంటలు వచ్చేస్తే వంట గదిలో ఉన్న పిండిను దానిపై చిన్న చిన్నగా వేస్తే మాటలు ఆగిపోతాయని, బాండీలో మంటలు వస్తే ఆక్సిజన్ రానీయకుండా మూతను క్రమంగా కొంచెం కొంచెంగా ఎలా మూస్తే మంటలు ఆగుతాయని అవగాహన కల్పించారు. ఈ మోక్ డ్రిల్ లో డిప్యూటీ మేయర్ గారు బెల్లం దుర్గ, అవతు శైలజ రెడ్డి, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, వీరమాచినేని లలిత, చెనగిరి రామ్మోహన్, తిరుపతమ్మ, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్ర శేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పీ సత్య కుమారి, వీఎంసి రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఎన్. వెంకటేశ్వర్రావు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ డి.మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం. రాజా మరియు ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శంకర్ రావు గారు, ఎస్ఎఫ్ఓలు నరేష్, గౌతమ్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ని పరామర్శించిన తిరుపతి అనూష



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి ని విజయవాడ జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్ పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి వైద్యులు శస్త్ర చికిత్స చేయడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంలో సుజనా చౌదరి తిరుపతి అనూష సురేష్ ని యాక్టివ్గా వర్క్ చేయలని ఎస్ సి ,ఎస్ టి,మైనారిటీ కార్పొరేషన్ లోన్స్ గురించి అవేర్నెస్ ప్రోగ్రామ్స్ పెట్టాలని ఆదేశించారు.

## సుజనా చౌదరిని పరామర్శించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ పొలిటిషియన్, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను సోమవారం కలిసి పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి వైద్యులు శస్త్ర చికిత్స చేయడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్యే సుజనా చౌదరి ను హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు.

## సమస్యను తీర్చాలంటూ చెవిదిద్దులను ఒలిచి ఇచ్చిన యువతి.



**మచిలీపట్నం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో అందరూ చూస్తూ ఉండగా తరకటూరు గ్రామానికి చెందిన యువతి చేసిన పనికి అధికారులు ఒక్కసారిగా హవాక్కయ్యారు. తరకటూరు గ్రామానికి చెందిన భువనేశ్వరి అనే యువతి ఎమ్మెస్సీ చదువుతోంది. తల్లిదండ్రులు లేకపోవడంతో తాత వద్ద పెరిగింది. ఇటీవల తన కుటుంబ సభ్యులకు కొంతమంది మోసం చేశారని కోర్టును ఆశ్రయించి కోర్టు ఉత్తర్వులను తెచ్చుకొని స్థలంను రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అయితే కొంతమంది తరకటూరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఉద్దేశికపూర్వకంగానే తనను ఇబ్బందులకు గుర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. కోర్టు తన పేరుపై ఉత్తర్వులు జారీ చేసిన నాయకులు తమ పలుకుబడితో భువనేశ్వర్ కి కాకుండా వేరే వారి పేరుపై మంచినీటి పంపు కనెక్షన్ ఇప్పించటం పై ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో తన సమస్యను జిల్లా అధికారులకు వివరిస్తూ గ్రామస్థాయి అధికారులు తమకు డబ్బులు ఇవ్వలేదని ఇబ్బంది పెడుతున్నారని తన దగ్గర ప్రస్తుతానికి డబ్బులు లేవని తన వంటిపై ఉన్న చెవి దిద్దులను ఒలిచి అధికారులు టేబుల్ పై పెట్టి తన సమస్యకు న్యాయం చేయాలని వేడుకొంది. అక్కడ ఉన్న అధికారులు ఒక్కసారిగా యువత చేసిన పనికి అవాక్కయ్యారు. యువతిని అలా చేయకూడదని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో తన చెవుదిద్దులను తీసుకొని వెళ్ళిపోయింది. గ్రామస్థాయిలో జనసేన నాయకులు, గ్రామస్థాయి అధికారులు తన సమస్యను పరిష్కరించకుండా పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని, సమస్యను అధికారులకు తెలియజేయడం కోసమే అలా చేశానని భువనేశ్వరి కన్నీటి పర్యంతమయింది.

### తమ సమస్యను పరిష్కరించాలంటూ

## పేరూరు రైతులు వినతి



**అమలాపురం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం పేరూరు గ్రామానికి చెందిన రైతులు సార్వ,దాల్వ పంట సమయంలో వరిచేలు సంబంధించిన కుమ్మరి కాలువ నున్న లాకులు పాడైపోవడంతో ఉప్పు నీరు తమ చేలలోకి రావడంతో పంట తీవ్రంగా పాడవుతుందని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు చొరవ చూపి దాదాపు 100 ఎకరాల వరి చేలను ఉప్పు నీరు ముంపు నుండి కాపాడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పంట సీజన్లో ఆకుమడులు వేసేందుకు రైతులు భయపడుతున్నారని అన్నారు. లాకులను వెంటనే మరమ్మతులు చేయించాలని,కుమ్మరి కాలవ, మేక కాలువ వంతెన నుండి గంట వారి తూము వరకు మురుగు కాలువలోని గుర్రపుడెక్కను తొలగించాలని రైతులు కోరారు.. వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధుల దగ్గరకు చాలా సార్లు ఈ సమస్యపై తిరగటం జరిగిందని. కానీ సమస్య పరిష్కారం కాలేదని. నేడు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ అధ్యక్షులు పేరూరు పంచాయతీ వార్డు సభ్యులు దేగల వెంకటరమణ, దూనబోయిన గణేశ్వరరావు,జల్లి శ్రీను, రైతులునరేంద్ల సత్యనారాయణ, దూనబోయిన ఫణేంద్ర,అడప బంగారయ్య,జల్లి సత్యం జల్లి నాగేశ్వరరావు, కడలి వెంకట రావు చింతపల్లి బేతాళ స్వామి,ముత్తా బత్తుల రాజు తదితరులు ఉన్నారు.

## టీడీపీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు

**కడప, మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీడీపీ మహానాడు కే ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లను టీడీపీ నేతలు సమన్వయ కమిటీ పరిశీలించింది. మహానాడు ఏర్పాట్లపై మంత్రులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమా, జ్యోతుల నెహ్రూ, రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, రెడ్డెప్పగారి మాధవి, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి, శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 27, 28, 29న నిర్వహించే మహానాడుపై సమీక్ష జరిపారు.

## వైకాపా రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శిగా షేక్ బాజీ షహీద్ నియామకం

- బాజీ షాహిద్ ని సన్మానించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ,మేయర్ రాయన భాగ్యలక్ష్మి
- మైనారిటీలకు పెద్దపిటా వేసింది నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- కూటమి ప్రభుత్వం ఎంతమందిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాం
- ఏడాది కాలంలోనే ప్రజలలో కూటమి సర్కార్ పై వ్యతిరేకత వచ్చింది
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు
- జగనన్నకు శీనన్నకు కృతజ్ఞతలు తెలిపిన బాజి షాహిద్



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన షేక్ బాజీ షాహిద్ కి వారి స్నేహితులు అన్సారి - అబ్బాస్ వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి స్థానిక 53వ డివిజన్ లో గల ఏ యస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ పిఏసి సభ్యులు, పశ్చిమ పార్టీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మినరేంద్ర ముఖ్య అతిధులుగా పాల్గొని బాజీబాబాని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మైనారిటీలకు పెద్దపిటా వేసింది నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. అబ్బదపు హామిలు ఇచ్చి గద్దెనెక్కి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి సర్కార్ పై పోరాటానికి వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ లాంటి క్లిష్ట సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ని అమలు చేయకుండా డ్రామాలు ఆడుతున్న వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. పార్టీ నాయకులు అరెస్ట్ ల వల్ల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని ఈ సర్కార్ లో అభివృద్ధి సూన్యమని పశ్చిమలో చుస్తే మేము శంకుస్థాపన చేసి అభివృద్ధి చేసినవి ఇప్పుడు ప్రారంభిస్తున్నారని, ఏడాది అయినా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టరు. బాజీ షాహిద్ మాట్లాడుతూ పార్టీ తనను గుర్తించి పార్టీ లో రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి పదవి ఇచ్చినందుకు జగనన్న కు శీనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీలు అందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. వైసిపి హయాంలో ప్రభుత్వం ద్వారా మరియు వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా అనేక మసీదులు, షాదీఖాన ల అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి వెలంపల్లి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు. రాబోవు కాలంలో సాయి శక్తుల పని చేసి జగనన్నను ముఖ్యమంత్రిగా, శీనన్నకు పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిపించుకునే విధంగా కృషి చేస్తామన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ జాయింట్ కార్యదర్శి నజీర్, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్, 55 డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణ, పశ్చిమ మైనారిటీ అధ్యక్షులు ఎండి అన్వర్, సెంట్రల్ మైనార్టీ అధ్యక్షులు నజీర్. తూర్పు మైనారిటీ అధ్యక్షులు సుభాని, గోదావరి బాబు, తంగెల్ల రాము, గురుమహంతు మహేష్, కేసరి చిన్నోడు, సయ్యద్ అతిక్, మజ్జి శ్రీనివాసరావు, కర్రీ గౌరి, ఏనుగుల సునీల్, హుస్సేన్ షరీఫ్, వినోద్ పాల్, కరీం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఏదో చెయ్యాలని చుస్తే అది జరిగే పని కాదని హితువు పలికారు. ఎంతమందిని అరెస్ట్ చేసిన భయపడేది లేదని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకలు అందించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డని కొనియాడారు. నేడు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ఇతర పార్టీ వ్యక్తులకు పని చేయద్దు అని పిలుపునిచ్చారన్నారు. అధికారం వచ్చిన పది నెలలోనే ప్రజలలో కూటమి సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.

## నేడు కైకలూరు నియోజకవర్గం టిడిపి మహానాడు కార్యక్రమం.

### కైకలూరు నియోజకవర్గం టిడిపి పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆహ్వానం.

: **కైకలూరు మే 19 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకురాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం,కైకలూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన 20-05-2025 ఉదయం 11 గంటలకు కైకలూరు టౌన్ లోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు మహానాడు కార్యక్రమం జరుగుచున్నది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మెంటే పార్థ సారథి,కో-కన్వీనర్లు,రాష్ట్ర పార్టీ స్థాయి నాయకులు,పార్లమెంట్ పార్టీ స్థాయి నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు, రాష్ట్ర పార్టీ నియమించిన డైరెక్టర్లు, క్లస్టర్లు,యూనిట్లు,బూత్ ఇంచార్జిలు,గ్రామా పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ పార్టీ కుటుంబ సభ్యులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అదేవిధంగా ఈ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భోజన ఏర్పాట్లు చేస్తున్నామని కైకలూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్. వీరమల్లు నరసింహారావు తెలియజేశారు

## వైభవోపేతంగా శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. అశేష భక్త జనసందోహం సమక్షంలో దేవదాయ, ధర్మదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతాదేవి పర్యవేక్షణలో స్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. సుమారు 600 సంవత్సరాల క్రితం నూజివీడు జమిందారు మేకా రాజా వేంకటాద్రి అప్పారావు జమిందారు ప్రతిష్ఠించిన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దేవస్థానంలో ఐదు రోజులపాటు పంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమమును అనుసరించి నిర్వహించిన అష్టబంధన సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. తొలుత స్వామి వార్లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, కుంభారాధన, ప్రధాన హోమములు, మహా పూర్ణాహుతి, కళావాహన, అర్చన, బ్రహ్మఘోష, నీరాజనము నిర్వహించారు. ఐదు రోజుపాటు పీటలపై కూర్చున్న దంపతులు భక్త ప్రవత్తులతో మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానం జీర్ణోద్ధరణ జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సాయంత్రం దేవస్థానం అర్చకుడు రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలోని స్వామి వార్లకు దివ్య శాంతి కల్యాణోత్సవం నిర్వహించారు. దీనికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య ప్రసంగికులు సుదర్శనం సీతారామాచార్యులు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పండిట్ డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్, రుత్విక్కులు రొంపిచర్ల లోకాభిరాము, పరుచూరి నరహరి, అగ్నిహోత్రం చక్రధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## పలు సమస్యలపై పిజిఆర్ఎస్ లో వినతి పత్రం సమర్పించిన కౌన్సిలర్ వట్టెం మనోహర్



**జగ్గయ్యపేట మే 19 (వార్తప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గ కేంద్రంగా ప్రభుత్వం పిజిఆర్ఎస్ సమావేశాన్ని ఏర్పాటు చేయటం ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జిల్లా కలెక్టర్ ని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్ పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వట్టెం మనోహర్ జగ్గయ్యపేటలో ఉన్న ప్రధానమైనటువంటి సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీ వినతి పత్రం అందజేయడంజరిగింది. జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ఇసుక, మట్టి వాటిపై చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. అదేవిధంగా జగ్గయ్యపేట ప్రజలు కాలుష్యం బారిన పడకుండా చర్యలు తీసుకోమని మొక్కలు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. మరియు జగ్గయ్యపేట హైవే బస్టాండ్ ని గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రారంభించుకున్న విషయంపై దానిని పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వివక్ష చూపకూడదని కలెక్టర్ కి సూచించడం జరిగింది. జగ్గయ్యపేట ఊర చెరువు అభివృద్ధి మొక్కలు పెంచడం వంటివి పూర్తిగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. జగ్గయ్యపేటలో వేపల వాగు, ఎర్రకాలువకు సంబంధించిన చెత్తను బురదను తొలగించి ఆ ప్రాంతాల లో నివసించే ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. జగ్గయ్యపేట పురపాలక సంఘంలో ఉన్న అక్రమలు లే ఓట్ల పై చర్యలు తీసుకొని పురపాలక సంఘానికి రావలసిన 10 శాతం ఆస్తులు ల్యాండ్ కన్వర్షన్ ఫీజును ప్రభుత్వ నష్టపోకుండా చూడాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. వీదికుక్కల నియంత్రణపై సరైన చర్యలు తీసుకొని పేట ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా కోరడం జరిగింది ముఖ్యంగా పురపాలక సంఘంలో ఉన్న అధికారులు కమిషనర్, ఏఈ, డి ఈ, టౌన్ ప్లానింగ్ అధికారి శానిటరీ ఇన్స్పెక్టర్ అధికారులు లేకపోవడం వల్ల 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు టెండర్లు పిలవలేదని అభివృద్ధి జరగట్లేదని సత్వరమే అధికారులను నియమించాలని కోరడం జరిగింది. ఈ విధంగా పలు జగ్గయ్యపేట ప్రధాన సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కారం చేయని ఎడల ప్రజల మద్దతుగా వైస్సార్సీపీ ఉద్యమం చేపడుతుందని తెలియ జేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులు గోగుల వెంకయ్య, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గంగోలు వినోద్ కనపర్తి సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ విజయ తరుణంలో రెపరెపలాడాల్సిన జాతీయ జెండా



### బోసిపోతున్న జాతీయ స్తూపం

**జగ్గయ్యపేట, మే 19 (వార్తప్రభ)** జాతీయ జెండా మనలో దేశభక్తిని పెంచుతుంది. ప్రేరేపిస్తుంది. ప్రస్తుతం మన దేశం ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్‌పై అన్ని రకాలుగా పైచేయి సాధిస్తున్న శుభతరుణంలో ఉన్నాం. అయితే, ఇదే సమయంలో జగ్గయ్యపేట పట్టణంలోని శాంతినగర్‌లో నిర్మించబడిన 150 అడుగుల జాతీయ జెండా స్తూపం జెండా లేక వెలవెలబోతూ కనిపించడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన ఈ స్తూపంపై జెండా లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ప్రామాణికంగా మందపాటి, వాతావరణ సహనంతో కూడిన వస్త్రంతో జెండాను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.గతంలో జగ్గయ్యపేట నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా, 31వ వార్డులోని శాంతినగర్ జాతీయ రహదారి పక్కన 150 అడుగుల ఎత్తుతో జాతీయ జెండా స్థూప నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.అటువంటి చారిత్రాత్మక స్థూపం నిర్లక్ష్యానికి గురై ఉండడం తగదని, జాతీయ గౌరవాన్ని నిలబెట్టేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు వర్షం కష్టాలు

- భారీ వర్షానికి నీట మునిగిన ఇబ్రహీంపట్నం తహసీల్దార్, ఎంఈవో కార్యాలయాలు
- ప్రశ్నార్థకంగా మారిన రికార్డుల భద్రత
- చెట్టుకింద విధులు నిర్వహించిన ఎమ్మార్వో





**ఇబ్రహీంపట్నం, మే 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** భారీ వర్షం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందికి కష్టాలు తెచ్చిపెడుతోంది. భవనాలు పల్లపు ప్రాంతంలో ఉండటంతో వర్షం కురిస్తే కార్యాలయాల్లోకి నీరు చేరుతోంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తహసీల్దార్ కార్యాలయం నీట మునిగింది. సోమవారం విధులకు హాజరైన తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, సిబ్బంది తమ కుర్చీల్లో కూర్చునేందుకు వీలు లేకపోవడంతో అవస్థలు పడ్డారు. సుమారు రెండు నుంచి మూడు అడుగుల మేర కార్యాలయంలోని అన్ని గదుల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. సిబ్బంది మోటారుతో వర్షపు నీటిని తోడించారు. విధుల నిర్వహణకు ఆటంకంగా ఉండటంతో చెట్ల కింద గడపాల్సి వచ్చింది. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు భవనం పైన చెట్టు నీడన కొద్దిసేపు, వీఆర్వో కార్యాలయంలో కొద్దిసేపు పాలన సాగించారు. తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరినట్లు గతంలో పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. అయినా ఉన్నతాధికారులు స్పందించలేదు. తాజాగా కురిసిన భారీ వర్షానికి మరోసారి కార్యాలయంలోకి వర్షపు నీరు చేరి అవస్థలు పడ్డారు. తరచూ నీటి ముంపునకు గురవటంతో తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రమాదపు అంచులో ఉంది. ఇప్పటికైనా దీనిపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇదే ప్రాంగణంలోని ఎంఈవో కార్యాలయంలోకి కూడా వర్షపు నీరు చేరింది. అందులోని సిబ్బంది కూడా ఇబ్బందులు పడ్డారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోయింది. ఈ కార్యాలయ అధికారులు, సిబ్బంది వర్షపు నీటిలోనే వెళ్లాల్సి వచ్చింది. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో వర్షం కురిసినప్పుడు రోడ్లపై పొంగిపొర్లుతున్నాయి. పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచిపోతోంది.

## చటాకాయ గ్రామంలో జరిగిన ఘర్షణ పై ఇరువర్గాలపై కేసులు నమోదు





**కైకలూరు మే 19 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, చటాకాయ గ్రామంలో సమావేశం ఉందని పిలిచి సర్పంచ్ని మరియు న్యాయం అడిగిన పేద వారిని కొట్టిన కేసులు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు కైకలూరు మండలంలో కొల్లేరు లంక గ్రామాల కట్టుబాట్లకు, ప్రజాప్రతితులుగ ఎన్నుకున్న టువంటి వారు కూడ గ్రామంలో పెదరాయుళ్ల స్వార్థానికి బలి కావాల్సి వస్తుందే, చటాకాయ గ్రామంలో గత ఏడు నెలలుగ క్షుద్ర పూజలు చేస్తున్నారనే నెపంతో కొన్ని కుటుంబాల వారిని గ్రామ పెద్దలు పంచాయతీకి పిలిచి తాళ్లతో కట్టి కొట్టడం జరిగింది. ఇది నివారించిన సర్పంచి, ఘంటసాల శేషారావు పై అప్పటినుండి గ్రామంలోని కొంతమంది ఆయనపై కక్ష పెట్టుకుని సమయం కోసం వేచి ఉన్నారు. కొల్లేరు లంకగ్రామలలో గ్రామాలు పేర కొల్లేరులో వాటాలుగా చెరువులు సాగు చేయటం లేదా బయటి వారికి లీజులకి ఇవ్వడం జరుగుతుంది ఏడాదికి ఒకసారి లీజు తీసుకున్న తరువాత గ్రామంలోని పురుషులకు వాటా చొప్పున వచ్చిన డబ్బును పంపకం చేస్తారు అలా చటాకాయి గ్రామంలో గొడవలు జరిగిన తర్వాత కొంతమందికి వాటాలు ఇవ్వకపోవడం వాటా అడిగితే మీరు జలగం వెంగళరావు సొసైటీలు లేరని లేదా వేరే ఊరు నుంచి వచ్చి ఉన్నారని వాటా డబ్బులు ఇవ్వకుండా గ్రామ పెద్దలు ఆ డబ్బును వారి దగ్గరే ఉంచుకొని అన్యాయం చేస్తున్నారని లబ్ధిదారులు అటవీశాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు చటాకాయ గ్రామంలో కొల్లేరులో తవ్విన చెరువులకు లీసుకిచ్చి లీజును సమానంగా అందరికీ పంచడం లేదని దీనిపై తగు విచారణ చేయాలని గంటసాల శేషారావు కుమారుడు మరియు బాధితులు వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఇది తెలుసుకున్న గ్రామస్తులు సర్పంచి ఘంటసాల శేషారావుని సమావేశం ఉందని పిలిపించి మీ అబ్బాయి మాపై ఫిర్యాదు చేశారంటూ విస్తారీతిగా మహిళలతో ఆయన పై దాడి చేయటం సమావేశానికి పిలిచి ఎలా జరుగుతుండటంతో ఒక్కసారిగా ఆయన అవాకై చేరుకునే లోపు విచక్షణారహితంగా చొక్కా చింపి ఆయనపై దాడి చేసి గాయాలు అయ్యాయి , ఎంత లో కైకలూరు పోలీస్ వారు రావడం గ్రామస్తులులను సర్ది చెబుతున్న వినే పరిస్థితుల్లో గ్రామస్తులు లేరు ఇరువర్గాలు దాడి చేసుకునే విధంగా మోహరించి దుర్భాషలాడుకున్నారు ఇంతలో మీడియా ప్రతినిధులు కావరేజ్ చేస్తూ ఉండంగా ఒక వర్గం వారు ఒక్కసారిగా వారిపై దుర్భాషలాడుతూ కొట్టేందుకు ప్రయత్నించారు.ఆ సమయంలో అక్కడ పోలీసు వారు ఉండటంతో మీడియా ప్రతినిధులపై దాడి చేయకుండా నివారించడం జరిగింది. కైకలూరు మండలంలో రాజకీయ నాయకుల అండదండలతో కవరేజ్ చేయటానికి వెళ్ళిన మీడియా వారిపై కూడా ఈ మధ్యకాలంలో దుర్భాషలాడి దాడులు చేస్తూ కైకలూరు లేని సంస్కృతి నేర్పిస్తున్నారు. ఇంతలో గ్రామపంచాయతీలో జయమంగళ వెంకట్రావు భార్య అయిన జయ మంగళ రామ సీతను చీరలాగి దుర్భాషలాడి కొట్టారని ఆమె మానసికంగా అవమానం జరిగిందని ఇంటికి వచ్చి పురుగుల మందు తాగింది. వెంటనే ఆమెను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించడంతో ప్రాణాపాయం తప్పినట్లు తెలియజేశారు. చటాకాయ గ్రామంలో ఇరు వర్గాల మధ్య గొడవలు కొట్లాటలు జరుగుతున్నవని తెలిసిన పోలీసు వారు ఆ గ్రామం పై నిఘా లేకపోవడం విడ్డూరంగా ఉందంటూ బాధితులు ఆరోపిస్తున్నారు మాపై ఎన్నిసార్లు ఉప సర్పంచి వర్గం దాడులు చేసిన అన్యాయం చేసిన పోలీసులు పట్టించుకోవటం లేదని మేము ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకుల ముసుగులో ఇరువర్గాలకు గొడవలు పెడుతూ ఒక వర్గం వైపే కొమ్ము కాస్తూ ఒక వర్గాన్ని ద్వేషిస్తున్నారు ఓట్లు వేసేటప్పుడు విరోధులైన వచ్చి ఓటేయమని అడిగే రాజకీయ నాయకులు గ్రామాలలో ఇరువర్గాలు దాడులు చేసుకున్న గొడవలు పడిన కుర్చోబెట్టి ఎందుకు మాట్లాడరంటూ చటాకాయ గ్రామస్తులు బాధితులు రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గొడవలు చక్కబడే విధంగా గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరుతున్నారు.

## మరణించిన హోంగార్డుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 535) పి.శ్రీమన్నారాయణ (45 ) విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ బ్రైన్ స్టోక్ తో మరణించారు. మరణించిన హోంగార్డు శ్రీమన్నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును ఈ రోజు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు చేతులమీదుగా శ్రీమన్నారాయణ భార్య పి.నరసమ్మ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి. సి. పి. శ్రీమతి కె. జి. వి. సరిత , హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "89" ఫిర్యాదులు.



**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు.సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి.లు ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , కృష్ణ మూర్తి నాయుడు , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 89 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 42, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 9, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 7, దొంగతనాలకు సంబంధించినవి 2 , కొట్లాటకు సంబంధించినవి 7, సైబర్ నేరాలకు సంబంధించి 3, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 19, మొత్తం 89 ఫిర్యాదులను స్వీకరించడం జరిగినది.లిఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## కరగ్రహారం లో సమాధి ను సైతం కబ్జా చేసిన రియల్ ఎస్టేటరు.



**మచిలీపట్నం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో ఒక సెంటూ భూమి (పత్రాలు గల భూమి) లో కుమారుడు జ్ఞాపకార్థం సమాధి నిర్మించుకున్నారు. కుమారుడి సమాధి పగలకొట్టి సెంటు భూమిని అన్యాయంగా రియల్ ఎస్టేటరు ఆక్రమించుకున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు.సమాధి చుట్టూ ఉన్న కంచెను తొలగించి ఆక్రమించడం పై లభో దిబో మంటున్న తల్లిదండ్రులు. ముడా అప్రూవల్ లేఔట్, ల్యాండ్ కన్వెన్షన్ లేకుండా నూతన వెంచరు నిర్మాణం చేశారని స్థానికులు ఆరోపించారు. ఎటువంటి సర్వే చేయకుండా పక్కనే ఉన్న స్థానికుల భూములను, స్థలాలను అన్యాక్రాంతంగా ఆక్రమించుకుని నూతన వెంచర్ నిర్మాణం చేపట్టారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన వెంచర్ కు అనుమతులు ఉన్నాయా లేవో అధికారులు తనిఖీ చేసి వెంచర్ యొక్క హద్దులను కూడా పరిశీలించాలని, కుమారుని సమాధి కొరకు వదులుకున్న భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. అలానే అనుమతి లేని వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించండి




**విజయవాడ పశ్చిమ మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి ఎం శివప్రసాద్ లు అన్నారు. కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు, హౌసింగ్, వివిఎంసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మరియు ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండిఎం శివప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టర్లు అందరూ సహకరించాలని త్వరితగతిన ఇళ్లన్నీ పూర్తి చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్యలో ఉన్న సమన్వయ లోపం లో ఉన్న సమస్యలను ముఖాముఖి చర్చించడంతో సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వం తరఫునుండి వారికి సంపూర్ణ సహాయం అందుతుందని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. కాంట్రాక్టర్లకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి గడువులోపు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి సూపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం పి వెంకట నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, పిడి లీలారాణి, హౌసింగ్ సిబ్బంది, వివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**రెడ్డిగూడెం మే 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండల కేంద్రం, సిపిఎం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సిపిఎం పార్టీ మొదటి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిరెడ్డి మాధవరెడ్డి జెండావిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ శ్రేణులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయం ప్రిన్సిపాల్ ఉయ్యూరు రాధాకృష్ణరెడ్డి మాట్లాడుతూ నేటి రాజకీయాలు మతం, కులం, ప్రాంతం పేరుతో యువతను తప్పుదోవ పట్టించే విధంగా మారటం చాలా బాధాకరం అని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి ఉన్నతమైన రాజకీయాలు చేసే నాయకులు రావాలని, సోషలిస్టు సమాజం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, మోహనరెడ్డి,పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కైకలూరు వైస్ ఎంపీపీ గా గంగుల వెంకట నరసమ్మ ఎన్నిక.



**కైకలూరు మే 19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,కైకలూరు లో నియోజకవర్గ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు గా " గంగుల వెంకట నరసమ్మ " ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన నాయకులు, కొల్లి వరప్రసాద్(బాబి),నల్లగోపుల చలపతి,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు పైడిపాటి శివశంకర్,పెరిచర్ల ప్రసాద్ రాజు,బోయిన శ్రీనివాసరావు,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,దొడ్డాకుల నాంచారయ్య,మండల తెలుగుమహిళా కార్యదర్శి శీలం కృష్ణవేణి, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు అబ్దుల్ బాబా,ఆటపాక గ్రామ టిడిపి అధ్యక్షులు రాయినూతల సునీల్,జనసేన పార్టీ పుప్పాల సూర్యప్రకాశరావు,తులసి పూర్ణ,కటికన రఘు,తోట సందీప్,మండల యమ్.పి.టి.సి లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు శక్తి తుఫాన్ ఎఫెక్ట్

**హైదరాబాద్, మే 19 (వార్తా ప్రభ)**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏపీకి శక్తి తుపాను ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్నరోజుల్లో ఇది తుపానుగా మారి తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. నేటి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## 20వ తేదీన నందివాడ మం॥లో పలు దేవస్థానాలలో హుండీల లెక్కింపు..

**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం నందివాడ మం॥లోని పలు గ్రామాలలో వేంచేసి యున్న పలు దేవస్థానాలలో భక్తులచే సమర్పించబడు కానుకల హుండీలను ది. 20-05-2025వ తేదిన తెరచి లెక్కింపుట జరుగునని దేవాదాయ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇందులో భాగంగా 1) శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం, జనార్ధనపురం ఉదయం 10-00 గంటలకు, 2) శ్రీ కోదండరామ మరియు ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఉదయం 11-00 గంటలకు, 3) శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, నందివాడ ఉదయం 12-00 గంటలకు, 4) శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం కుదరవల్లి ఉదయం 1-00 గంటలకు శ్రీ తనిఖీదారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో భక్తులచే సమర్పించబడు కానుకల హుండీలను ది.20-05-2025వ తేది మంగళ వారం రోజున తెరచి లెక్కించుట జరుగును, కావున ఆసక్తిగల భక్తులు ఈ హుండీ కౌంటింగ్ లో పాల్గొనవల్సిందిగా సదరు ప్రకటనలో దేవదాయ శాఖ కోరడమైనది.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీ ఆదాయం రూ.4.71 లక్షలు



**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డు లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను దేవాదాయ శాఖ తనిఖీ అధికారి వి. సుధాకర్ పర్యవేక్షణలో సోమవారం ఉదయం తెరిచి లెక్కించారు. భక్తులు మరియు ధార్మిక సంస్థల సభ్యులచే అధికారుల పర్యవేక్షణలో జరిగిన లెక్కింపు ప్రక్రియను దేవస్థానం మండపంలో నిర్వహించారు. మూడు నెలల 16 రోజుల తర్వాత హుండీని తెరిచి లెక్కించగా 4 లక్షల, 71వేల, 048 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదయ శాఖ అధికారులు సుధాకర్, ఈవో యార్లగడ్డ వాసు లు తెలియజేశారు. హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బ్యాక్ ఖాతాలో జమ చేసి, వైదిక కార్యక్రమాల నిర్వహణ, దేవస్థాన అభివృద్ధికి వినియోగిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు సాయన రాజేష్ తెలిపారు. భక్తులు దేవస్థానం అభివృద్ధిలో భాగస్వాములు కావాలంటూ ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మురళీ, నారాయణ, పలు ధార్మిక సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత గుడివాడ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి కేంద్రం



**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** ఆదివారం ఉదయం మానవతాశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించబడ్డ చలివేంద్రం వద్ద (కూచిపూడి వాసుదేవరావు గారి ఇంటి వద్ద, దొండపాడు కాలువ ప్రక్కన) శ్రీమతి గోవర్ధన, పల్లపోతు శ్రీనివాసరావు గారి 35 వ వార్షికోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ ఈ దంపతుల వితరణతో జరిగింది. ఈ దంపతులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, ఇలాంటి మంచి పనులు ఇంకా ఎన్నో చెయ్యాలని మానవతా సంస్థ వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి ఘంటా చంద్రశేఖరరావు, సభ్యులు మెరుగుమాల బ్రహ్మయ్య, తేజస్వి, జస్వంత్, ఇతర మానవతా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన సామినేని..



**పెనుగంచిప్రోలు, మే 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామం లో సోమవారం నూతన పెట్రోల్ బంకు ను జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామం నందు మౌనిక మరియు చేరిపెల్లి, పిడికిటి పెట్రో స్టేషన్ వారి హెచ్ పీ పెట్రోల్ బంకును ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమంలో భాగంగా 16వ రోజైన సోమవారం రోజున నల్లారి శేషగిరిరావు దాతృత్వంతో (దాత) స్థానిక వాసవి చౌక్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ చిన్నం గంగాధరరావు, బొగ్గవరపు తిరుపతయ్య, ఎం. వీరశేఖర్, ఎస్. జగ్గారావు, అయితా గోపాలకృష్ణ, వి.వి. చంద్రశేఖర్ రెడ్డి, సామి రామ్మోహన్ రావు, మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :

# సర్పంచ్ సురేఖ మృతి బాధాకరం : ఎమ్మెల్యే రాము

● దివంగత సురేఖ భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు..



**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** ప్రమాదవశాత్తు మరణించిన గుడివాడ మండలం దొండపాడు గ్రామ సర్పంచ్ చోరగుడి సురేఖ అకాల మృతికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే రాము.. సోమవారం ఉదయం సురేఖ కుటుంబ సభ్యులను ఫోన్ చేసి పరామర్శించారు. సురేఖ కుటుంబ సభ్యులకు ఫోన్లో ఎమ్మెల్యే రాము మనోధైర్యం చెప్పారు. సోదరి సురేఖ మరణ వార్త తనను కలచి వేసిందని ఒక ప్రకటన ద్వారా ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సురేఖ అకాల మరణం, ప్రజలకే కాక టిడిపికి తీరని లోటన్నారు. సురేఖ కుటుంబ సభ్యులకు గుడివాడ తెలుగుదేశం పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము. సురేఖ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు. మండల నాయకులు మరియు సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, పలువురు టిడిపి నాయకులు దొండపాడు గ్రామంలోని సురేఖ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

# ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్..



**కాకినాడ,మే 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఏపి ఈఏపిసెట్-2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష మొదటి రోజు మే 19వ తేదీ సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఏపి ఈఏపి సెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కే.ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ఎకె. ప్రసాద్ యూనివర్శిటీ అధికారులు, ఏపి ఈఎపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు, కో-కన్వీనర్లు మరియు కో-ఆర్డినేటర్లతో కలిసి సెట్ కోర్ను విడుదల చేసి పరీక్ష నిర్వహణా తీరును పరిశీలించారు.మొదటి రోజు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రారంభమైన ఏపి ఈఏపి సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ తెలిపారు.అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి మొదటి రోజు సోమవారం ఉదయం 20,461 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18,724 మంది పరీక్షకు హాజరయ్యారని, 1737 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. మొత్తం 91.51 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే సోమవారం మధ్యాహ్నం 20,456 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18,931 మంది పరీక్షకు హాజరయ్యారని, 1525 మంది గైర్హాజరు కాగా మొత్తం 92.54 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 40,917మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 37,655 మంది పరీక్షకు హాజరయ్యారని, 3262మంది గైర్హాజరు కాగా 92.03శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి మొదటి రోజు సోమవారం ఉదయం 922 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 844మంది పరీక్షకు హాజరయ్యారని, 78 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. మొత్తం 91.54శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే సోమవారం మధ్యాహ్నం 923 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 869మంది పరీక్షకు హాజరయ్యారని, 54మంది గైర్హాజరు కాగా మొత్తం 94.15 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1845 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1713మంది పరీక్షకు హాజరయ్యారని, 132మంది గైర్హాజరు కాగా 92.85 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలియజేశారు.ఏపి ఈఏపి సెట్ చైర్మన్ & ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కే. ప్రసాద్ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు, కో-కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు, టిసిఎస్ మరియు ఏపి ఆన్లైన్ అధికారులు ఉన్నారు.

# వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఏపూరు శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామి దేవస్థానం





**హనుమాన్ జంక్షన్,మే 19 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్డు లోని ఏపూరు గ్రామంలో శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామి వారి హనుమాన్ జయంతి 75వ వజ్రోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ శాశ్వత ధర్మకర్తలు అయిన పల్నాటి సత్యనారాయణ మరియు చోడే వెంకయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 1949వ సంవత్సరంలో పల్నాటి సత్యనారాయణ శ్రీ దాసాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమానికి చోడే వెంకయ్య తనవంతు సహకారం అందించారు. ఆనాటి నుంచి నేటి వరకూ పల్నాటి సత్యనారాయణ , చోడే వెంకయ్య శాశ్వత ధర్మ కర్తలుగా ఉంటూ. వారి తదనంతరంవారి కుటుంబ సభ్యులు, ఏపూరు, బాపులపాడు, హనుమాన్ జంక్షన్ గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో స్వామివారికి నిత్యము పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరము శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75 వ సంవత్సరంలో వజ్రోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. అలాగే ఇదే దేవస్థానం వద్ద 45 అడుగుల ఎత్తు అభయాంజనేయ స్వామి వారి నిలువెత్తు విగ్రహాన్ని 2015 లో ఇక్కడ ప్రతిష్టించారు. ఈ విగ్రహం చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. స్వామి వారి అనుగ్రహం కోసం దారినవెళ్లే భక్తులు సైతం ఎదురు చూస్తుంటారు.మే 21వ తేదీ బుధవారం నుండి 25వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. 25వ తేదీ ఆదివారము భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తుల తమ వంతు సహాయ సహకారాలు అందించి ఈ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలనీ ఆలయ కమిటీ వారు కోరారు.

# పాఠశాలల్లో తెలుగు మీడియం ని కొనసాగించాలి..

● డెమోక్రటిక్ పి.ఆర్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జివిఎస్ రామాంజనేయులు



**కైకలూరు,మే 19 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రంలో తెలుగువారమైన మనము తెలుగు విద్యార్థులైన మన పిల్లల భవిష్యత్తు కోసం తెలుగు మాధ్యమం ద్వారానే మొదలవుతున్నదినీ, తెలుగు ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నట్లు డెమోక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జివిఎస్ రామాంజనేయులు పేర్కొన్నారు. ఏ విద్యార్థి అయినా విషయ పరిజ్ఞానాన్ని వారి మాతృ భాష ద్వారానే గ్రహించగలరని పెద్ద పెద్ద మేధావులైన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు లాంటి వారు అన్నారన్నారు.ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని అన్నారు. మొన్న జరిగిన ఓ మీటింగ్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఎన్ని జన్మలెత్తినా తెలుగు వాడిగానే పుడతానని అన్నారన్నారు. ఏదైనా తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకుండా విద్యార్థులను చదువుకోమంటే బలవంతంగా ఇతర మాధ్యమాల ద్వారా ఎంత విషయ పరిజ్ఞానాన్ని మనం రుద్దిన వారికి అవగాహన కాదన్నారు.ఎందరో మేధావులు పరిశీలించి, పరిశోధించి విద్యార్థి అనేవాడు వారి మాతృభాష ద్వారానే సెకండరీ పాఠశాల వరకు విద్యను కొనసాగించితే తప్ప వారు విద్యలో రాణించరని నొక్కి ఒక్కణించడం జరిగిందన్నారు. తమిళం ..కన్నడం.. ఒరియా ... లాంటి ఇతర భాషల మాధ్యమాలు కూడా మనం కొనసాగిస్తున్నప్పుడు మనం మాతృభాషని కొనసాగించకపోవడం దారుణనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు వారు వారి తమిళం తప్ప ఇతర భాషల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహిం చట్లేదనీ, కనీసం జాతీయభాష హిందీ ని కూడా అనుమతిం చట్లేదన్నారు. . అలాగే కర్ణాటక వారు కూడా కన్నడం తప్ప ఇతర భాషలును వెనక్కి నెట్టుతున్నారనీ...వారి మాతృభాషనే... ప్రోత్సహించి పేద విద్యార్థులకు మేలు చేస్తున్నారన్నారు. కానీ మనం మాత్రం మన మాతృభాషని మన రాష్ట్రంలో మనమే వెనక్కి నెట్టడం సరికాదనీ, ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఈ విధానం వల్ల తీవ్రంగా నష్టపోతారన్నారు. ఇకనైనా ఖర్చులేని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి తెలుగు విద్యార్థులకు న్యాయం చేయాలని డి పి ఆర్ టి యు కైకలూరు నియోజకవర్గ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందనీ జీవిఎస్ రామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న విశ్రాంత సిఎస్ ఎల్.వి సుబ్రమణ్యం..



**మోపిదేవి/అవనిగడ్డ,మే 19 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని విశ్రాంత చీఫ్ సెక్రటరీ ఎల్.వి సుబ్రమణ్యం దంపతులు దర్శించుకున్నారు.సోమవారం దేవస్థానానికి వచ్చిన సుబ్రమణ్యం దంపతులకు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.తొలుత ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం సుబ్రమణ్యం దంపతులు శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. విశ్రాంత సిఎస్ సుబ్రహ్మణ్యం దంపతులను ఆలయ అధికారి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

## సుఖీభవ పథకం పై రైతులకు అవగాహన సదస్సు

● పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,మే 19 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామం సచివాలయం నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతు లకు గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర నమోదు చేసుకుని ఈ కేవైసీ చేయించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని , మోకా వెంకన్న , జొన్నల నాగమల్లేశ్వర రావు , గణపబత్తుల కనకయ్య, ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు , వీఆర్వో గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ రోటరీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** కోతి బొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్స్ లో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డా॥ తిరివీధి లక్ష్మీ పెరుమాళ్ళు, కీర్తిశేషులు ప్రభావతి మరియు కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ చినఅవుటపల్లి వారి సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపు లో సుమారు 45మంది బాధితులు వైద్య సేవలను పొందారు. ఈ క్యాంపులో గుండె మరియు నరముల వ్యాధుల విభాగాలకు చెందిన డా॥ దేవి శరణ్, డా॥ అభిషేక్, డా॥ తరుణ్ కుమార్ రెడ్డి లు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలు పొందిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడమేకాక, బి.పి., షుగరు, ఈసీజి మొదలగు పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్స్ సి.సూర్యచంద్ర రావు, బి.శంకర రావు, ఎమ్.రమణమూర్తి, సభ్యులు ఆర్.రమేష్ బాబు, వి.డి.ఎస్. శంకర్, ఎ.ఎస్.వి.ఎన్.మారుతి కుమార్ మరియు వైద్య కళాశాల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ స్వామి, నర్సింగ్ విద్యార్థినీలు, ఫార్మసీ అసిస్టెంట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లను విస్మరించిన ప్రభుత్వం..!



**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం మర్చిపోవడం దారుణమని వైఎస్ఆ ర్సిపి ఉద్యోగ పెన్షనర్ల విభాగం గుడివాడ నియోజకవర్గం అధ్యక్షుడు టి. రమణకుమార్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగులకు అన్ని రకాల బకాయిలు కలిపి 30 వేల కోట్లు బకాయి ఉండగా, కేవలం 7300 కోట్లు మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందులు పేరిట కాలయాపన చేయడం సరికాదని హితవు పలికారు. ముఖ్యంగా సిపిఎస్ ఎప్పుడు రద్దు చేస్తారని మూడు లక్షల మంది ఉద్యోగ కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి ఆర్థిక ప్రయోజనాన్ని కూడ ఉద్యోగులు పొందలేదన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న డి ఏ లు అలాగే ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలి అలాగే అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ స్కేలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయటంతో పాటు 30శాతం ఐ.ఆర్. ప్రకటించాలని రమణ కుమార్ డిమాండ్ చేశారు.

## పోరాట యోధుడు సుందరయ్యకు ఘన నివాళులు



**గుడివాడ,మే 19 (వార్తాప్రభ) :** స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, పలు ప్రజా సంఘాల సభ్యులు, కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి, విప్లవ వందనాలు చేశారు. తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం పార్టీ నాయకులు ఆర్ సి పి రెడ్డి కొనియాడారు. ప్రజల పక్షాన కామ్రేడ్ సుందరయ్య చేసిన పోరాటాలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, ఆయన పోరాటాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతామని ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, డైట్ కాలేజ్ విశ్రాంత అధ్యాపకులు జి.వి.జి. ఆంజనేయులు, ఏఎన్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు గాంధీబాబు, సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర తదితరులు ప్రసంగించగా, ప్రజా సంఘాల నాయకులు వీరమ్మ, కొండా శివ, సమీర్, సుధాకర్, రేరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో విజయవంతమైన మినీ మహానాడు



**పెడన,మే 19 (వార్తాప్రభ) :** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ..తెలుగుదేశం పార్టీ..! ఆరు నెలల కాలంలో పార్టీని అధికారం వైపు నడిపించిన ధీశాలి అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ.. పెడన నియోజకవర్గ స్థాయి "మినీ మహానాడు" పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసి చైర్మన్ మాజీ ఎంపీ కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బుల్లయ్య బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పాల సంఘం జిల్లా డైరెక్టర్ అర్జా వెంకట నగేష్ పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు పెడన నియోజవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు బంటుమిల్లి డి సి చైర్మన్ బొర్రా కాశీ పెడన మండల టిడిపి అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్ కృత్తివెన్ను మండల టిడిపి అధ్యక్షుడు అల్లు తులసిరావు బంటుమిల్లిమండల అధ్యక్షుడు కూనప రెడ్డి వీరబాబు పెడన పట్టణ టీడీపీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ బార్ అసోసియేషన్ లో పుచ్చలపల్లి కి ఘన నివాళి






**విజయవాడ,మే 19 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో కా. పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కార్యక్రమం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ.కె. బాషా అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ నిర్మాత, దర్శకుడు శ్రీ తమ్మారెడ్డి భరద్వాజ, ఏపి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీ సుంకర రాజేంద్రప్రసాద్, ఐలు ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సంపర దుర్గా శ్రీనివాసరావు, బార్ కార్యదర్శి శ్రీ కె.వి. రంగారావు, బార్ గవర్నింగ్ బాడీ సభ్యులు, న్యాయవాదులు కా. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు బాషా మాట్లాడుతూ తాను కర్నాటి రామ్మోహనరావు శిష్యుడునని, కర్నాటి రామ్మోహనరావు కూడా ఖమ్మం వాసి అని, ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఖమ్మం జిల్లా చంద్రశేఖర్ రెడ్డిగా 1964 ఆ ప్రాంతంలో అక్కడ పనిచేస్తూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వారికి ఎక్కువ పట్టు ఉండేదని, కమ్యూనిస్టు విభజన తరువాత కమ్యూనిస్టు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంగా పోటీపడుతున్నప్పుడు కర్నాటి రామ్మోహనరావుగారు ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీపడుతున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీ విడిపోయి పోటీచేస్తే కాంగ్రెస్ పార్టీతో గెలవడం కష్టమని సిపిఐ, సిపిఎంలో ఎవరు పోటీ నుండి విత్‌డ్రా చేయాలని సమస్య వచ్చినప్పుడు గురువుగారికి చెందిన అభ్యర్ధి నిలబడిన నియోజకవర్గంలో కర్నాటి రామ్మోహనరావు పోటీ చేయకుండా ఉండి కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేయాలన్న ఒప్పందం మేరకు ఆయన పోటీ నుండి విరమించుకుని కమ్యూనిస్టు పార్టీకి దూరంగా ఉన్న నేపథ్యంలో కా. పుచ్చలపల్లి సుందరయ్య కల్పించుకుని కృష్ణా జిల్లాకు రండి అని చెప్పిన సలహా మేరకు ఆయన విజయవాడ వచ్చి స్థిరపడ్డారని ఆయన చాలా సార్లు చెప్పారని, ఈ విషయం ఎప్పుడు చెప్పాలని అనుకుంటున్న సమయంలో ఈ అవకాశం 32 ఏళ్ల తర-వాత వచ్చిందని, ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికి ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల పోరాట యోధుడు, వ్యవసాయ రంగ మార్గదర్శి అయిన పుచ్చపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈ సభకు విచ్చేసిన అందరికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా అన్ని దానాలలో కన్నా విద్యాదానం గొప్పది అని చెప్పి మన బార్‌కి తన జ్ఞానాన్ని అంతా అవసరాన్ని బట్టి దానం చేస్తూ బార్‌కు ఎలాంటి విషయాల అన్నింటికీ తాను అండగా ఉండి ముందుకు నడిపిస్తున్న బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ మాజీ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ ని ప్రసంగించవలసిందిగా కోరారు. బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ మాజీ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కా. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తూ.. ఎందరో ప్రసంగీకులను తీసుకువచ్చి ఉపన్యాసాలను ఇప్పించినట్లు తెలిపారు. అసలు బార్ అసోసియేషన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం ఎందుకు నిర్వహించాలి. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం చనిపోయిన సుందరయ్య ని మనము ఎందుకు తలుసుకోవాలి, ఆయన గురించి మనం ఏమి నేర్చుకోవాలి, ఈ రోజు ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులలో సుందరయ్య సాధారణ జీవనం ఏమిటి, ఆయనను తలుసుకుని మర్చిపోతే దాని వల్ల ప్రయోజనం లేదు. సరిగ్గా 40 సంవత్సరాలనాడు అనగా 1985లో విజయవాడకు సుందరయ్య పార్థివ దేహాన్ని తీసుకువచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు హాజరవడంతో ఆ సభను నిర్వహించేందుకు పిడబ్ల్యూడీ గ్రౌండ్ సరిపోదని కృష్ణానది తిన్నెల మీద సభను ఏర్పాటు చేయడంతో కృష్ణా తీరం అంతా జనసంద్రంగా మారిందన్నారు. ఆయన అంత్యక్రియలకు అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ నాయకులు, కమ్యూనిస్టు, ఇతర పార్టీల నాయకులు, పేద ప్రజలు హాజరయ్యారని, తాను ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నానని తెలిపారు. ఏమటయ్యా ఆయన గొప్పదనం అంటే ఆయన జీవిత చరిత్రను చదివితే భూస్వామి కుటుంబం నుండి పుట్టి పెరిగిన ఆయన 13 సంవత్సరాలప్పుడే సామాజిక సంస్కరణలు అవసరమని చెప్పి, అసలు అస్పృశ్యత ఎందుకు ఉండాలని, తన ఇంటి నుండే దీనికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రారంభించి ప్రశ్నించడమే కాదు తన ఇంటికే దళితులను భోజనాలు పెట్టడంతోపాటు, వారి గ్రామంలో సహబంతి భోజనాలు పెట్టారు. దీంతో బంధువులు ఆయనను ద్వేషించడం మొదలుపెట్టారు. దీంతో ఆయనలో మార్పు వచ్చింది. పేదల శ్రమను దోపిడీ చేస్తు న్నాం.. వీరికి సరైన జీతాలు ఇవ్వాలి, భూసంస్కరణలు తీసుకువచ్చి దున్నేవాడికే భూమి ఇవ్వాలి అనే నినాదాన్ని తీసుకువచ్చారు. 13 సంవత్సరాల వయస్సులోనే అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడాడు. మరి ఈ రోజుకు మనం అస్పృశ్యతను నివారించలేక పోతున్నామ న్నారు. ఈనాటికి అనేక గ్రామాలలో అస్పృశ్యతను పాటిస్తున్నారన్నా రని, రెండు విభాగాలుగా పాలిస్తున్నారని, ఈ రోజుకు మనం అది చూస్తున్నామన్నారు. ఒక వ్యవస్థ, మరో వ్యవస్థను గౌరవించుకోవాలి. కాని ఓ జాతీయ కార్యక్రమానికి సంబంధించి న్యాయవ్యవస్థకు చెందిన భారత ప్రధాన న్యాయమూర్తిని పిలవకపోవడం, దానికి కారణం దళితుడు కావడంతో ఆయనను ఆ కార్యక్రమానికి ఆహ్వానం పలకలేదని ఆయన భావిస్తే దేశం పరిస్థితి ఏమిటి? మన ప్రయాణం ఏమవుతుంది. మరి ఆయనకే ఇలా జరిగితే, సామాన్య ప్రజలు, దళితులు పరిస్థితి ఏమిటి. ఈ అస్పృశ్యతను ఎందుకు వ్యతిరేకించలేక పోతున్నాము. మరీ ఇంత వెనక్కి పోతున్నామని, ఈ విషయమై మనం ప్రజలకు ఎందుకు చెప్పలేకపోతున్నాము. సుందరయ్య లింగ వ్యవస్థను వ్యతిరేకంగా మహిళలకు సమాన హక్కులు కల్పించాలి, వారు కూడా సమాజంలో తన కాళ్ళమీద నిలబడాలి అని ఆయన కోరారు. ఇప్పటికి మన పరిస్థితి ఏమిటి. ఇంటర్నేషనల్‌గా జనరల్ ఈక్వాలిటీకి సంబంధించి ఒక సంస్థ ఇండెక్సు ప్రకటిస్తోంది. 2023-2024 సూపర్ ప్రాక్టీస్ వారి సర్వే ప్రకారం భారతదేశంలో మహిళలు నిజంగా పురుషులతోపాటు సమానత్వం సాధించాలంటే ఇంకా 127 సంవత్సరాలు పడుతోందని వెల్లడించారు. చాలా మంది అనుకోవచ్చు ఆడపిల్లలు చాలా మంది చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు న్యాయ వ్యవస్థలోనూ ఉద్యోగాలలో ఉన్నారు. అని చెపుతున్నా.. లింగ వ్యవస్థ మాత్రం కొనసాగుతోంది. మరి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు సుందరయ్య లాంటి వ్యక్తిని ఒకసారి పరిశీలించినప్పుడు ఆయన సమావేశాలకు నేను వెళ్లడం, ఆయనతో తాను మాట్లాడటం, అనుకోకుండా మా ఇంటి పక్కనే ఆయన ఇల్లు ఉండటం, ఆయనను ఎక్కువగా కలిసే అవకాశం ఉండేదన్నారు. ఆయన ఎంత సింపుల్‌గా ఉండేవాడంటే చీఫ్ మినిస్టర్ ని కలిసేందుకైనా, శాసనసభ, సమావేశాలకు వెళ్లేటప్పుడు కూడా లాగు వేసుకుని సైకిల్‌పై వెళ్ళేవారన్నారు. ఒక సమయంలో అప్పటి ప్రధాని నెహ్రూ సుందరయ్య ఇతర దేశస్తులు వచ్చినప్పుడైనా లాగు వేసుకోకుండా ఫైజమా అయినా వేసుకురావాలని చెప్పిన విషయం గుర్తు చేశారు. మరి ఆయన శాసనసభలోగాని, పార్లమెంటులోగాని ఏదైనా సమస్యపై మాట్లాడాలంటే ఆ విషయంపై క్షుణ్ణంగా తెలుసుకుని దానిపై మాట్లాడేవారని, అనేక సందర్భాలలో సాహిత్యంపై, కవిత్వంపై చెప్పాల్సివస్తే వాటిని చదివి తెలుసుకుని ఒక గొప్ప కళాకారుడుగా మాట్లాడేవారని చెప్పారు. అదేవిధంగా నీటి సమస్యలపై ఆయన రాసిన పుస్తకాలు కాని, వ్యవసాయానికి సంబంధించి, నదులకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలనేది ఆయన శాసనసభలోగాని, పార్లమెంట్‌లో గాని ప్రసంగించిన తీరు చదివితే ప్రజా నాయకుడంటే ఇలా ఉండాలనేది తెలుస్తుంది. కాని ఈ రోజు ఉన్నటువంటి ప్రజానాయకులు పరిస్థితి ఏమిటి. శాసనసభల్లోగాని, పార్లమెంటులోగాని ప్రజా సమస్యలను, సామాజిక సమస్యలను కూలంకషంగా చర్చిస్తున్నారా? కులంపై, వంశంపై, వ్యక్తిగత దూషణలతో, బూతు పురాణాలతో శాసనసభల్లో, పార్లమెంట్‌లో చర్చలు కొనసాగుతుంటే బహుశ సుందరయ్య లాంటి వ్యక్తి ఉన్నారనే విషయం శాసనసభ్యులకు గాని, పార్లమెంటు సభ్యులకు గుర్తున్నారా అని సందేహం వస్తుందన్నారు. మరీ మన తెలుగురాష్ట్రాల్లో ఈ రాజకీయ వ్యవస్థ మరింత దిగజారిపోయిందన్నారు. ఆయన ఉన్న సమయంలో ఎలక్షన్‌లో పోటీ చేయాలంటే సామాజిక సేవ చేసిన వ్యక్తులకే టిక్కెట్టు ఇచ్చేవారని, ఇప్పుడు ఏ రాజకీయ పార్టీ వారైనా ఏ వ్యక్తి ఎన్నికోట్లు ఖర్చు చేసైనా గెలుపు సాధించగలడో చూసి ఆ వ్యక్తికే ఎలక్షన్‌లో ఆయా పార్టీల తరపున టిక్కెట్టు ఇస్తున్నారన్నారు. అలా ఎన్నికల్లో గెలుపొందిన వ్యక్తి సామాజిక సేవ ఎందుకు చేస్తాడు. తాను ఖర్చు పెట్టిన సొమ్ముకు పదిరెట్లు సంపాదించుకుని మరలా వచ్చే ఎన్నికల్లో బరిలో నిలబడుతున్నాడన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమాజం ఎటువైపు పోతోంది. ప్రస్తుతం రాజకీయం ఓ వ్యాపారం అయిందని చెప్పారు. అలాంటి రాజకీయ నాయకులు సామాజిక సేవకు పనికిరారని, ఈ పరిస్థితుల్లో సుందరయ్య లాంటి నాయకులు ఉన్నారని ఈ తరానికి తెలియచెప్పాలని, అంతే కాకుండా చిన్నారుల పాఠ్య పుస్తకాలలో సుందరయ్య చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలని వయన సూచించారు. ప్రతి రాజకీయ పార్టీ కూడా వారి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో కూడా సుందరయ్య జీవిత చరిత్రను చదివించి, ఆయన అడుగు జాడల్లో నడవాలని, రాజకీయాలలో మనం ఎలా ఉండాలనేది తెలియచెప్పాలన్నారు. మనం కూడా ఆయన ఆశయాలు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్య అతిథి తమ్మారెడ్డి భరద్వాజ గురించి సభకు పరిచయం చేయాలని తనను ఆహ్వానించారు కాని తెలుగు రాష్ట్రాలలో భరద్వాజ తెలియని వారుండరని అనుకోవడంలేదన్నారు. కమ్యూనిస్టుపార్టీ అభిమాని అవడం గర్వకారణం. ఆయన తమ్మారెడ్డి కృష్ణమూర్తి కుమారుడు. తమ్మారెడ్డి కృష్ణమూర్తి గారంటే తొలినాడులో కమ్యూనిస్టు పార్టీ వ్యాప్తికి చాలా కృషి చేసిన గొప్ప వ్యక్తి. ప్రజా కమ్యూనిస్టు పార్టీకి ముందు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన వ్యక్తి. అలాగే రాష్ట్రంలో ప్రజా నాట్యమండలిని స్థాపనలో ముఖ్యమైన పాత్ర పోషించి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఈ ప్రజా నాట్యమండలి వ్యాప్తికి గణనీయంగా పాటుపడిన కళాభిమానం ఉన్న అయిన వ్యక్తి కృష్ణమూర్తి . అటువంటి కుటుంబంలో పుట్టిన భరద్వాజ ఆ కుటుంబ లక్షణాలనే పుణికి పుచ్చుకుని ఆయన కమ్యూనిస్టు పార్టీ, ఆ స్వామి భక్తి, కళ మీద ఉన్న దృక్పథాన్ని ఆయన పుణికి పుచ్చుకున్న ఆయన తన అభిప్రాయాలను ముక్కుసూటిగా మాట్లాడేవ్యక్తి. ఆయన మొదటగా ఉద్యోగం చేసినా తరువాత కళారంగంపై అభిరుచితో సినీ రంగంలోకి ప్రవేశించి, చాలా ఒత్తిడులు ఉన్నా చాలా ఓపికగా ఎదుర్కొని మొట్టమొదటిగా నిర్మాతగా చిరంజీవితో కోతలరాయుడు సినిమా తీశారన్నారు. తరువాత మొగుడు కావాలి అనే సినిమా తీశారు. ఆ సినిమాలు బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ అయ్యాయన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నేత, పోరాట యోధుడు కా. పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధుడని, తెలంగాణ సాయుధ పోరాటానికి కర్త, క్రియ ఆయనే అన్నారు. ఆయన అస్పృశ్యత, లింగ వ్యవస్థపై పోరాటం చేశారని, కాని ప్రస్తుతం మన దేశంలో ఇంకా అస్పృశ్యత కొనసాగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు సాధనకై కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి పోవడం బాధాకరమని, ఇప్పటికైనా వారు కలిసి ఒకటిగా ఉంటే బావుంటుందని, వారు కలుస్తారో లేదో తెలియదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చూసి వారికి బుద్ధి వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఐలు ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సంపర దుర్గా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప త్యాగశీలి కా. పుచ్చలపల్లి సుందరయ్య అని, తాను నమ్మిన ఆశయాల సాధనకై తన ఆస్తిని పేదలకు దానం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. ఆయన ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. దేశంలో అస్పృశ్యత, లింగ వ్యవస్థలను రూపు మాపేందుకు ప్రస్తుత రాజకీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడవాలని ఆయన కోరారు. రమేష్ మాట్లాడుతూ ముఖ్యఅతిథి తమ్మారెడ్డి భరద్వాజ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖులు అనేక విషయాల మీద ఆయన తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పడం, వారికి సినీ రంగంలో ఉన్న విశ్వనీయత, వారి యొక్క అభిప్రాయాలకు ఉన్నటువంటి విలువ, సినీ పరిశ్రమకు పెద్దగా ఉండటం, సినీ రంగంలో కార్మికులకు ఆయన అండగా ఉండటం, భరద్వాజ ఎటువంటి విషయంపైనా సరే వారి అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెబుతారు. మన దేశం పాకిస్తాన్‌తో చేసే యుద్ధం అయినా, ఆదివాసుల కోసం నక్సల్స్ చేసే పోరాటంపైనా, మన పోలీసులు సాగించే దమన కాండపైన నిష్పక్షపాతంగా ఆయన తమ అభిప్రాయాలను తెలియజేస్తారు. గత సంవత్సరం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆర్. నారాయణ మూర్తి ని పిలవడం జరిగింది. ఆర్. నారాయణమూర్తి ని రిక్షా ఎక్కించిలాంటి ఆకాశంలో పుష్పక విమానం తిరుగుతున్న విధంగా విజయవాడలో 'ఒరే రిక్షా' అనే సినిమాని నిర్మించారంటే భరద్వాజ లాంటి యోధుడు సహకారం, ఆర్. నారాయణ మూర్తి అనే సామాన్యుడు ఉండటం వల్లే మాత్రమే సాధ్యమైంది. అటువంటి మద్దతుని, వామపక్ష భావజాలానికి, అభ్యుదయ భావజాలనికి భవిష్యత్తు కూడా భరద్వాజ అండగా ఉండాలని, ఈ ప్రజలు సాగించే ఉద్యమాలకు వారి మద్దతును కొనసాగించాలని చెప్పి మేము మనసారా కోరుకుంటున్నాము. సుందరయ్య వర్ధంతి కార్యక్రమానికి అనేక ప్రముఖులను పిలవడంతోపాటు ఆయనను ఆహ్వానించగా ఆహ్వానాన్ని మన్నించి ఎండవేడిమిని కూడా లెక్క చేయకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీ తమ్మారెడ్డి భరద్వాజకు బార్ అసోసియేషన్ తరుపున శాలువా కప్పి, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. పిమ్మట ఉత్తమ సేవలు అందించిన ప్రముఖ డాక్టర్, న్యాయవాదిని బార్ అసోసియేషన్ శాలువా, మెమొంటోలతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.వి. రంగారావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ, గవర్నింగ్ బాడీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు**



**కోడూరు, మే 19 (వార్తాప్రభ) :** పిట్టలంక పంచాయతీ ఆఫీసు వద్ద సోమవారం నాడు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో అవనిగడ్డ బ్రాంచి, రేపల్లెలోని ఫోకస్ కంటి ఆసుపత్రి డాక్టర్ కిషోర్, డాక్టర్ దాస్ పర్యవేక్షణలో ఆప్తోమెట్రిస్టు మేరుగ ప్రవీణ్ 100 మందికి పైగా రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసిన వారికి రేపల్లె ఫోకస్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు తో పాటు వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక మేరక పనులు పూర్తి..



**కోడూరు,మే 19 (వార్తాప్రభ) :** కోడూరు నరసింహపురం రోడ్డు నందు ఉన్న స్మశాన వాటిక మేరక పనులు పూర్తి చేసినట్లు స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు జూపూడి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. మే-రక పనులు చేయడానికి గ్రామానికి చెందిన కడవకొల్లు రమేష్ 40 వేల ఆర్థిక చేయూత అందించారన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి తోడ్పాటు అందించిన కోడూరు మండల తహసిల్దార్ శ్రీను నాయక్, గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ, ఈవో బండే శేషగిరిరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంత్యక్రియల అనంతరం స్నానాలు చేసేందుకు, కర్మ కాండలు నిర్వహించుకునేందుకు, సొంత నివాసం లేని వారి భౌతిక దేహాలను స్మశానం వద్ద పెట్టుకునే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున స్మశాన వాటిక మౌలిక వసతుల కల్పనకు గ్రామస్తులు సహకారాన్ని అందించాలని కోరారు.

## సామినేని విశ్వనాథం జీవితం ఆదర్శనీయం..

**● ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**



**విజయవాడ,మే 19 (వార్తాప్రభ) :** నిబద్ధత, క్రమశిక్షణ గల నాయకు డిగా పేట ప్రాంత ప్రజల హృదయలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి సర్దార్ సామినేని విశ్వనాథం అని పలువురు రాజకీయ నాయకులు అన్నారు. సర్దార్ సామినేని విశ్వనాథం జయంతిని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి అలాగే ఎస్ జి ఎస్ కళాశాలలో ఉన్న విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను మరియు విశ్వనాథం అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ నిబద్ధతకు,విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచినటువంటి మా తండ్రి సామినేని విశ్వనాథం ఆశయసాధనలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అకుంఠిత దీక్ష తో ముందుకు పోయే విశ్వనాథం జగ్గయ్యపేట ప్రాంతా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణానికి త్రాగునీటి పైపులైన్ వ్యవస్థ, విద్యుత్తు, ఫైర్ సర్వీసు,సహకార సంఘాలు తదితర అనేక సంస్కరణలు చేపట్టి జగ్గయ్యపేట అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. అనంతరం బస్టాండ్ సమీపంలో కాంస్య విగ్రహం వద్ద విశ్వనాథం జయంతి సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సామినేని విశ్వనాథం అభిమానులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి...

**● స్పష్టమైన సమాచారంతో అర్జీలకు పరిష్కారం చూపండి.. ● డిఆర్‌వో ఎం లక్ష్మీ నరసింహం.**



**విజయవాడ,మే 19 (వార్తాప్రభ) :** అర్జీదారుడు సంతృప్తి చెందేలా స్పష్టమైన సమాచారంతో అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై అర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఏయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరసరఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆర్‌డిఏ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపిడిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 25 అర్జీలను స్వయంగాను 38 అర్జీలను ఆన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం తెలిపారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**ఆగిరిపల్లి, మే 19 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలంలో ఆగిరిపల్లి సుందరయ్య భవన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం మరియు సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏలూరు జిల్లా కార్యదర్శి జి. ఎస్ రాజు,సి పిఎం మండల కమిటీ సభ్యులు ముత్యాల నరేష్ , సత్తు కోటేశ్వరరావు, ఉలక్కయ్య, sk భాషా , కిరణ్ కుమార్, కోటయ్య, సాధం ప్రసాద్ హాజరు కావడం జరిగింది.

## ఘనంగా కామ్రేడ్ సుందరయ్య 40 వ వర్ధంతి



**పెనుగంచిప్రోలు,మే 19 (వార్తాప్రభ) :** ఆధునిక రాజకీయాల్లో విలువలు పాటించే వారు చాలా తక్కువ.ప్రస్తుతం ఎన్నికల్లో గెలవాలంటే రాజకీయ వారసత్వం కల్గి ఉండాలి. లేదా ధనవంతుడు అయి ఉండాలి అన్ని సి ఐ టీ యు నాయకులు దార. నాగే శ్వర రావు అన్నారు.కామ్రేడ్ సుందరయ్య వంటి వారు మాత్రమే రాజకీయాల్లో డబ్బు, కులం వంటి ప్రభావాలు లేకుండా ఎన్నికల్లో గెలిచారన్నారు. చట్ట సభల్లో ప్రజల వాణిని వినిపించారనీ, సమస్యల పరిష్కారానికి ఉద్యమించారని అన్నారు.కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడన్నారు. కులవ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి అని,తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నర ని తెలిపారు. సోమవారం పెనుగంచిప్రోలు సిపిఎం ఆఫీసులో సుందరయ్య 40 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం కార్యదర్శి ధనమ్మ, సీనియర్ సిపిఎం సభ్యులు గజ్జి పెద్దిరాజు, తురక కొండలు, అకుల్ తదితరులు పాల్గొన్నారు.

## కానుమోలు శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు చెస్, క్యారమ్స్ ఆటలు పోటీలు



**హనుమాన్ జంక్షన్,మే 19 (వార్తాప్రభ) :** వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా కాను మోలు శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు చెస్ గేమ్, క్యారమ్స్ ఆటలు పోటీలు నిర్వహించారు. వీటిలోలో గెలిచిన వారికి ది 6.06.2025 అనగా శుక్రవారం బహుమతులు అందజేయబడును. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి జె.సుబ్రహ్మణ్యేశ్వరరావు రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188